Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

గురువారం, 12 సెప్టెంబర్ 2024 విజయవాడ సంపుటి: 01 - సంచిక : 93 పేజీలు : 12 వెల రూ.6.50

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


రేవంత్‌రెడ్డిని కలిసిన పవన్ కళ్యాణ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

## విజయవాడలో పారిశుద్ధ్య చర్యలు
# నిరుపమానం

❖ 10 రోజులుగా విస్తృత సేవలు
❖ రాష్ట్రం నలుమూలల నుంచి పారిశుద్ధ్య కార్మికులు
❖ విజయవాడ వీధుల్లోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు
❖ వరద బాధితులకు నిర్విరామంగా సహాయక చర్యలు







- మిగతా 2లో..



## పరిశోధనా వ్యవస్థలో అడ్డంకులను తొలగించాలి

- ఏఎన్ఆర్ఎఫ్ గవర్నింగ్ బాడీ సమావేశంలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ-సూర్య వాస్తవం

దేశ పరిశోధనా వ్యవస్థలో ఎదురయ్యే అడ్డంకులను గుర్తించి, వాటిని తొలగించాల్సిన అవసరం వుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. పెద్ద లక్ష్యాలు పెట్టుకోవాలని, వాటిని సాధించడంపై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రస్తుతమున్న సమస్యలకు కొత్త పరిష్కారాలను కనుగొనడంపై పరిశోధన జరగాలన్నారు. సమస్యలు చూసినట్లైతే అవి అంతర్జాతీయ స్థాయిలో వుండొచ్చు కానీ వాటికి పరిష్కారాలు భారతీయ అవసరాలకు అనుగుణంగా స్థానికంగా వుండాలన్నారు. రూ.50వేల కోట్లతో కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేయాలని అనుసంధాన్ జాతీయ పరిశోధనా ఫౌండేషన్ (ఎఎన్ఆర్ఎఫ్) భావిస్తోందని చెప్పారు. అందులో రూ.36వేల కోట్లు ప్రభుత్వేతర వనరుల నుండి సేకరిస్తామని .

- మిగతా 2లో..

## అయోధ్య మందిరం నుంచి 400 కోట్ల జీఎస్టీ



లక్నో-సూర్య వాస్తవం

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య నగరం భారతదేశంలోని ప్రధాన పర్యాటక ప్రాంతంతో పాటు మతపరమైన నగరంలో చేరింది. రామ మందిరం కట్టినప్పటి నుంచి ఇక్కడికి వచ్చే సందర్శకుల సంఖ్య పెరుగుతోంది. రామ మందిరాన్ని చూసేందుకు దేశ, విదేశాల నుంచి ప్రజలు వస్తున్నారు. ఆలయంలో నిర్మాణ పనులు ఇంకా కొనసాగుతున్నాయి. జీఎస్టీ కౌన్సిల్ సమావేశం తర్వాత, శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ జనరల్ సెక్రటరీ చంపత్ రాయ్ ఇప్పుడు రామ మందిరానికి సంబంధించి కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతం ఆలయంలో జరుగుతున్న నిర్మాణ పనుల ద్వారా జీఎస్‌టీ మొత్తం రూ.400 కోట్లు వస్తుందని చెప్పారు. ఇది ఒక అంచనా అయినప్పటికీ పనులు పూర్తయిన తర్వాతే అసలు పన్ను ఎంతన్నది తేలనుంది. అయితే ఈ ఆలయ నిర్మాణాలకు సంబంధించిన ఆసక్తికర వివరాలను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి

- మిగతా 2లో..

## క్యాన్సర్ రోగులకు ఊరట

- మందుల ధరలు తగ్గించిన కేంద్రం



**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం:** దేశంలోని వేలాది మంది కేన్సర్ రోగులకు చల్లటి కబురు అందింది. కేన్సర్ రోగులు వినియోగించే ఔషధాల ఖర్చు ఇకపై తగ్గనుంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన సోమవారం (09 సెప్టెంబర్ 2024) జరిగిన 54వ జీఎస్టీ మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అయితే, చాలా కాలంగా దేశవ్యాప్తంగా చర్చల్లో ఉన్న కొన్ని అంశాలను వాయిదా వేయాలని జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించింది.

**కేన్సర్ మందులపై పన్ను తగ్గింపు**

క్యాన్సర్ మందుల విషయంలో జీఎస్టీ మండలి నిర్ణయం తీసుకుంది. క్యాన్సర్ మందులపై ప్రస్తుతం వసూలు చేస్తున్న జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించింది. దీంతో కేన్సర్ మందుల రేట్లు

- మిగతా 2లో..

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలంగాణకు కోటి విరాళం



**హైదరాబాద్-సూర్య వాస్తవం:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. బుధవారం ఉదయం జూబ్లీహిల్స్ లోని రేవంత్ నివాసానికి వెళ్లిన పవన్ కల్యాణ్..రూ. కోటి చెక్కును సీఎం సహాయ నిధికి అందజేశారు. తొలుత పవన్ కల్యాణ్ ను రేవంత్ రెడ్డి సాదరంగా ఆహ్వానించి శాలుతో సన్మానించారు. ఈ సందర్భంగా

## ముఖ్యమంత్రి చంద్రబాబు ఏరియల్ సర్వే



**కొల్లేరు-సూర్య వాస్తవం:** ఏలూరు జిల్లాలోని కొల్లేరు ప్రాంతంలో వరద పరిస్థితిని హెలికాప్టర్ లో ఏరియల్ సర్వే ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం పరిశీలించారు. అనంతరం కొల్లేరు, ఉప్పుటేరు,

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## అయోధ్య మందిరం నుంచి
# 400 కోట్ల జీఎస్టీ

(మొదటి పేజీ తరువాయి)

చంపత్ రాయ్ తాజాగా వెల్లడించారు. మహర్షి వాల్మీకి, శబరి, తులసీదాస్ ఆలయాలతో సహా 70 ఎకరాల విస్తీర్ణంలో మొత్తం 18 ఆలయాలు నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వానికి 100శాతం పన్ను చెల్లిస్తామని? ఒక్క రూపాయి కూడా బకాయి పెట్టబోమని ఆయన స్పష్టం చేశారు. అయోధ్యలో చేపడుతున్న ఆలయాల ద్వారా ప్రభుత్వానికి రూ.400 కోట్ల వరకు ఊు వసూలయ్యే అవకాశం ఉందని అంచనా వేసారు. పనులు పూర్తయిన తర్వాత ఖచ్చితమైన పన్ను మొత్తం తెలుస్తుందని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ వెల్లడించారు. సంఘం సహకారంతో ఈ ఆలయాన్ని నిర్మించారు. ఆలయానికి రెండు లక్షల మంది భక్తులు వచ్చినా ఇబ్బంది ఉండదు. గుడి నిర్మాణం విషయంలో జరిగిన ఉద్యమంలో చాలా మంది ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఈ ఉద్యమం వెయ్యి సంవత్సరాల క్రితం జరిగిన స్వాతంత్ర్య పోరాటం కంటే తక్కువేం కాదన్నారు. ఆలయ ప్రాంగణంలో శివాలయాన్ని కూడా నిర్మిస్తున్నట్లు తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని ఖర్గోన్ జిల్లాలో ఉన్న బకవా గ్రామం అద్భుతమైన శివలింగ నిర్మాణానికి ప్రసిద్ధి చెందింది. ఇక్కడ శివలింగ నిర్మాణానికి దేశ, విదేశాల నుంచి ఆర్డర్లు వస్తాయి. రామమందిర ప్రాంగణంలో ప్రతిష్టించే శివలింగం కూడా ఇక్కడే రూపుదిద్దుకుంటోందని చంపత్ రాయ్ వెల్లడించారు.

## పరిశోధనా వ్యవస్థలో
# అడ్డంకులను తొలగించాలి

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. ఎఎన్‌ఆర్‌ఎఫ్ గవర్నింగ్ బోర్డు మొదటి సమావేశాన్ని ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రధాని ప్రసంగించారు. కీలకమైన రంగాల్లో భారత్ స్థానం, జాతీయ ప్రాధాన్యాలతో ఆర్ అండ్ డి ని ముడిపెట్టడం, అందరినీ కలుపుకుని పోయే అభివృద్ధి క్రమాన్ని పెంపొందించడం, సామర్థ్య నిర్మాణాలు, శాస్త్రీయ పురోగతి, వినూత్నమైన పర్యావరణ వ్యవస్థలను ఆవిష్కరించడం విద్యా పరిశోధన, పారిశ్రామిక రంగాల్లో వర్తింపు మధ్య గల అంతరాలను తగ్గించడం వంటి పలు అంశాలపై గవర్నింగ్ బాడీలో చర్చించినట్లు చెప్పారు .

# క్యాన్సర్ రోగులకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

తగ్గి రోగుల కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుంది. అంతేకాదు.. నమ్కీన్, మతపరమైన యాత్రలకు హెలికాప్టర్ సేవలు ఉపయోగించుకోవడంపైనా పన్నును తగ్గించింది. నమ్కీన్ (మిక్చర్) మీద ఇకపై 18 శాతానికి బదులు 12 శాతం పన్ను విధిస్తారు, దీనివల్ల ఆ చిరుతిండి రేట్లు కొంతమేర తగ్గుతాయి.

మతపరమైన యాత్రలకు హెలికాప్టర్ వినియోగిస్తే, ఆ బిల్లుపై వసూలు చేసే జీఎస్టీని 5 శాతానికి తగ్గిస్తూ మండలి సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. ఉత్తర భారతదేశంలోని కొండ ప్రాంతాల్లో ఉన్న పుణ్యక్షేత్రాలకు వెళ్లేవారిని, ముఖ్యంగా కేదార్నాథ్, బద్రీనాథ్, వైష్ణోదేవి యాత్రికులను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. హెలికాప్టర్లో సీట్ల షేరింగ్ ప్రాతిపదికన వెళ్లేవారికి 5 శాతం జీఎస్టీ వర్తిస్తుంది. చార్టర్ హెలికాప్టర్ తరహాలో ప్రత్యేకంగా ఒక హెలికాప్టర్ అద్దెకు తీసుకుని వెళ్తే మాత్రం 18 శాతం జీఎస్టీ కట్టాలి.

**బీమా ప్రీమియంపై పన్ను తగ్గింపు నిర్ణయం వాయిదా**

జీవిత బీమా, ఆరోగ్య బీమా ప్రీమియం మీద జీఎస్టీని తగ్గించే అంశం వాయిదా పడింది. ఈ ఏడాది నవంబర్లో జరిగే భేటీలో దీనిపై నిర్ణయం తీసుకోవాలని మండలి నిర్ణయించింది. జీవిత బీమా, ఆరోగ్య బీమా ప్రీమియంపై పన్ను తగ్గిస్తారని దేశవ్యాప్తంగా భారీగా చర్చ నడిచింది. అయితే, పన్ను తగ్గింపు నిర్ణయాన్ని వచ్చే సమావేశం వరకు వాయిదా వేసిన కౌన్సిల్, ఈ అంశాన్ని మరింత లోతుగా పరిశీలించి రిపోర్ట్ చేసేందుకు మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. బిహార్ ఉప ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి నేతృత్వంలోని జీఓఎం ఏర్పాటైంది. ఈ కమిటీ, తన నివేదికను అక్టోబర్ నెలాఖరు నాటికి కౌన్సిల్కు సమర్పిస్తుంది. జీవిత బీమా, ఆరోగ్య బీమా ప్రీమియంపై పన్ను తగ్గించేందుకు జీఎస్టీ కౌన్సిల్లోని మెజార్టీ మెంబర్లు మొగ్గు చూపినట్లు సమాచారం. ప్రస్తుతం లైఫ్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై 18 శాతం జీఎస్టీ వసూలు చేస్తున్నారు.

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
# తెలంగాణకు కోటి విరాళం

(మొదటి పేజీ తరువాయి)

ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు, ఇతర అంశాలపై వారి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. అదేవిధంగా తెలంగాణలో హైడ్రా గురించి రేవంత్ రెడ్డిని అడిగి పవన్ వివరాలు తెలుసుకున్నట్లు తెలిసింది. హైడ్రా ఏర్పాటు, దాని పనితీరును పవన్ కు రేవంత్ రెడ్డి వివరించారు. రెండు రోజుల క్రితం ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన పవన్ ఏపీ సీఎం సహాయ నిధికి రూ. కోటి చెక్కును అందజేశారు. తాజాగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసి సీఎం సహాయ నిధికి రూ. కోటి చెక్కును అందజేశారు. రేవంత్ రెడ్డిని కలిసినవారిలో పవన్ తోపాటు తెలంగాణ జనసేన నాయకులు కూడా ఉన్నారు.

## విజయవాడలో పారిశుద్ధ్య చర్యలు
# నిరుపమానం

(మొదటి పేజీ తరువాయి)

**విజయవాడ-సూర్య వాస్తవం**



విజయవాడ నగరాన్ని వరద ముంచెత్తి పదకొండో రోజుకు చేరింది. ఆగస్టు 31వ తేదీ తెల్లారేసరికి విజయవాడ నగరంలో సగభాగం బుడమేరులో కలిసిపోయింది. వారం రోజులకు పైగా వరద నీటిలోనే ఉండిపోయింది. సెప్టెంబర్ 1వ తేదీ సాయంత్రానికి విజయవాడ నగరాన్ని ఆదుకోడానికి రాష్ట్రం నలుమూలల నుంచి పారిశుధ్య కార్మికుల్ని తరలించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. దీంతో అన్ని కార్పొరేషన్లు, పురపాలక సంఘాల నుంచి అందుబాటులో ఉన్న శానిటరీ వర్కర్లను విజయవాడకు తరలించారు. సెప్టెంబర్ 2 తేదీ నాటికి వీరంతా విజయవాడ చేరుకున్నారు. ఒకటి రెండు రోజుల్లో పని పూర్తి చేసుకుని వెళ్లిపోతామనుకుని కుటుంబాలను వదిలి రెండు మూడు జతల బట్టలతో రాష్ట్రం నలుమూలల నుంచి కార్మికులు విజయవాడకు వచ్చారు. విజయవాడ నగరంలో వైఎస్సార్ కాలనీ మొదలుకుని మిల్క్ ప్రాజెక్టు, భవానీపురం, ఉర్మిళానగర్, కబేళా, చిట్టినగర్, పాలఫ్యాక్టరీ, వించిపేట, నైజాంగేటు, రాజరాజేశ్వరిపేట, కంసాలిపేట, అజిత్ సింగ్ నగర్ వాంబేకాలనీ, అయోధ్యనగర్, దేవీ నగర్, న్యూ ఆర్ఆర్‌పేట, పాయకాపురం, కండ్రిక ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఇవన్నీ విజయవాడ కార్పొరేషన్‌లో ఉన్న ప్రాంతాలు. దాదాపు రెండున్నర లక్షల కుటుంబాలు నివసిస్తున్నాయి.

వీటికితోడు విజయవాడ రూరల్ మండలంలో జక్కంపూడి, కొత్తూరు – తాడేపల్లి, అంబాపురం, షాబాద్, శాంతినగర్, కవులూరు గ్రామాలను కూడా వరద ముంచెత్తింది. విజయవాడలో దాదాపు ఆరున్నర లక్షల మంది ప్రజలు వారం రోజుల పాటు వరద నీటిలో చిక్కుకోవడంతో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా వరద ప్రారంభమైన వెంటనే పారిశుధ్య కార్మికుల్ని విజయవాడకు తరలించారు. మరోవైపు విజయవాడ కార్పొరేషన్ పరిధిలో ఉన్న కార్మికుల్లో చాలామంది వరద బాధితులుగా మారారు. సింగ్ నగర్, పాయకాపురం, ఆర్ఆర్‌పేట ప్రాంతాల్లో నివసించే కార్మికులు కట్టుబట్టలతో నిర్వాసితులుగా మిగిలారు. నగరాన్ని ముంచెత్తిన వరదల్లో డ్రెయిన్లలో నీటి ప్రవాహానికి అడ్డు పడిన చెత్తను తొలగించడం మొదలుకుని వీధుల్లో పారిశుధ్య పనుల వరకు వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చిన కార్మికులు భుజానికి ఎత్తుకున్నారువరద హెచ్చరికల నేపథ్యంలో కార్మికుల్ని విజయవాడకు తరలించాలని అప్పటికప్పుడు ఆదేశించడంతో కమిషనర్ స్థాయి అధికారులు మొదలుకుని, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మేస్త్రీలు, కార్మికులు విజయవాడకు వచ్చేశారు. చాలామంది కార్మికులకు కనీసం కాళ్లకు చెప్పులు కూడా లేకుండానే నగరానికి వచ్చారు. సెప్టెంబర్ 2,3తేదీల్లో కూడా విజయవాడలో వర్షం కురుస్తున్నా అలాగే పనిచేశారు. రెండు మూడు రోజుల్లో వరదలు తగ్గిపోయి, స్వస్థలాలకు వెళ్లిపోతామని భావించిన వారు 9రోజులుగా నగరంలోనే ఉండిపోయారు. కళ్యాణమండపాలు, కమ్యూనిటీ హాళ్లు, క్రీడా ప్రాంగణాల్లో వారికి వసతి కల్పించారు. ఊరు కాని ఊరులో ప్రకృతికి ఎదురొడ్డి శ్రమిస్తున్నారువీధులకు వీధులు వరద నీటిలో మునిగిపోవడంతో టన్నుల కొద్ది వ్యర్థాలను తొలగిస్తున్నారు. సోమవారం నాటికి వరద ప్రభావం కొద్దిగా తగ్గడంతో పారిశుధ్య పనుల్లో వేగం పెంచారు. రాష్ట్రంలోని వేర్వేరు మునిసిపాలిటీల నుంచి దాదాపు 7600మంది కార్మికులు విజయవాడలో వరద సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. వీధుల్ని శుభ్రం చేయడం మొదలుకుని వరద నీటిలో మునిగిపోయిన ఇళ్లను శుభ్రం చేయడం వరకు అంతా తామై శ్రమిస్తున్నారు. పారిశుధ్య కార్మికులుగా వచ్చిన మహిళలు, పురుషులు ప్రతి వీధిని ఫైర్ సిబ్బంది సాయంతో శుభ్రంగా ఉద్చేస్తున్నారు. ఈ క్రమంలో చాలామంది కార్మికులకు కనీసం కాళ్లకు చెప్పులు కూడా లేకుండానే పనిచేస్తున్నారు. గత పది రోజులుగా విజయవాడలో వాన కురవని రోజు లేదు. రెండు మూడు రోజులుగా అల్పపీడన ప్రభావంతో రోజంతా వర్షం, చిరుజల్లులు కురుస్తూనే ఉన్నాయి. తలలకు టోపీలు లేకున్నా, కాళ్లకు చెప్పులు లేకున్నా వరద ముంపుల్లో చిక్కిన విజయవాడను? తమ చేతులతో శుభ్రం చేస్తున్నారు. టన్నుల కొద్ది వ్యర్థాలు, తడిచి పాడైపోయిన దుస్తులు, ఆహార పదార్థాలు, పనికి రాకుండా పోయిన బెడ్డింగులు, ఒకటేమిటి అంతులేని వ్యర్థాలను చేతులతోనే ఎత్తిపోస్తున్నారు. ఇక వరద ప్రభావిత ప్రాంతాల్లో పంపిణీ చేస్తున్న ఆహారాన్ని తినేసిన తర్వాత, మిగిలిపోయిన ఆహారాన్ని రోడ్ల పాలు చేస్తే తమ చేతులతో వాటిని ఎత్తి తరలిస్తున్నారు.

పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలకు విజయవాడ నగరం ఏమిచ్చినా తీర్చుకోలేనంత రుణాన్ని కార్మికులు మిగులుస్తున్నారు.

వరద సహాయక చర్యల్లో అన్ని ప్రభుత్వ శాఖలు పాల్గొంటున్నా అత్యధికంగా శ్రమిస్తున్నది మాత్రం పారిశుధ్య కార్మికులే. నాలగైదు రోజుల్లో ఇళ్లకు వెళ్లిపోతామనుకున్నామని, ఇక్కడ పరిస్థితులు, వరద ముంపు వారంపైగా కొనసాగడంతో తాము కూడా ఉండిపోవాల్సి వచ్చిందని కడప నుంచి వచ్చిన కార్మికులు చెప్పారు. రాష్ట్రం నలుమూలల నుంచి దాదాపు 7600మంది పారిశుధ్య కార్మికులు విజయవాడకు వచ్చారు. అధికారులతో కలిపి 10వేల మందికి పైగా నగరాన్ని తిరిగి మునుపటి స్థితికి తెచ్చేందుకు రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. మధ్యలో కొద్ది గంటల పాటే విశ్రమిస్తున్నారు. త్వరగా పని పూర్తి చేస్తే ఇళ్లకు వెళ్లొచ్చనే ఉద్దేశంతో తెల్లవారక ముందే చీపుర్లు, పారలతో పనిలో దిగుతున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో విధుల కోసం రెండు, మూడు జతల బట్టలతో నగరానికి వచ్చారు. ఎప్పుడు తిరిగి వెళ్లడానికి అనుమతిస్తారో తెలియదని, చేయాల్సిన పని పూర్తి చేసి వెళ్తామని కార్మికులు చెబుతున్నారు. పారిశుధ్య కార్మికులు వరద ప్రభావితప్రాంతాల్లో శుభ్రం చేసిన తర్వాత శానిటేషన్ చేస్తున్నారు. వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ చేస్తున్నారు. కాళ్లకు చెప్పులు, కనీస సదుపాయాలు లేకున్నా వారు అందిస్తున్న సేవల్ని చూసి విజయవాడ నగర వాసులు సెల్యూట్ చేస్తున్నారు.

## ముఖ్యమంత్రి
# చంద్రబాబు ఏరియల్ సర్వే

(మొదటి పేజీ తరువాయి)

తమ్మిలేరు వరదలపై అధికారులతో సమీక్ష నిమిత్తం ఏలూరు సి.ఆర్. రెడ్డి కాలేజీ ప్రాంగణానికి చేరుకున్నారు. ఏలూరు సి.ఆర్.రెడ్డి కాలేజీలో కొల్లేరు ఉప్పుటేరు తమ్మిలేరు వరదలపై బాధితులతో ముఖాముఖిగా సిఎం చంద్రబాబు మాట్లాడారు.

### ఐదేళ్లలో ఒక్కసారి కూడా బుడమేరు పూడిక తీయలేదు

**కొల్లేరు, ఉప్పుటేరు, తమ్మిలేరు వరదలపై అధికారులతో సీఎం సమీక్ష**

**ఏలూరు -సూర్య వాస్తవం:** ముఖ్యమంత్రి చంద్రబాబు గోదావరి జిల్లాల పర్యటనలో భాగంగా ఏలూరు జిల్లాలో వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలను ఆయన పరిశీలించారు. కొల్లేరు పరివాహక ప్రాంతాలను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. రోడ్డు మార్గంలో తమ్మిలేరు వరద ప్రవాహాన్ని పరిశీలించారు. అనంతరం కొల్లేరు, ఉప్పుటేరు, తమ్మిలేరు వరదలపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. పంట నష్టం జరిగిన ప్రాంతాల్లో ఎకరాకు రూ.10 వేలు పరిహారం చెల్లించనున్నట్లు చంద్రబాబు ప్రకటించారు.




అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో బుడమేరుకు గండ్లు పడితే వైసిపి ప్రభుత్వం పూడ్చలేదని ఆరోపించారు. బుడమేరు పట్ల నాటి సర్కారు వహించిన నిర్లక్ష్య ధోరణి విజయవాడకు ముప్పుగా పరిణమించిందని చెప్పారు. ఐదేళ్లలో ఒక్కసారి కూడా బుడమేరు పూడిక తీయలేదని, గండ్లు పూడ్చలేదని విమర్శించారు. దీంతో భారీ వర్షాలకు విజయవాడను కనీవినీ ఎరగని వరద ముంచెత్తిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. బుడమేరు వాగు పరిధిలో గత ప్రభుత్వం అక్రమార్కులను ప్రోత్సహించిందని, అక్రమ కట్టడాలకు తప్పుడు దారిలో అనుమతులిచ్చిందని వివరించారు. కుండపోత వర్షాలు, వరదలకు వాతావరణ మార్పులు కారణమని చెప్పారు.

సూర్య వాస్తవం — Truth of News — http://www.suryavastavam.in

## సంపాదకీయం

# వైద్యుల సమ్మెకు పరిష్కారమెప్పుడు?

కోల్‌కతా ఘటనలో జూనియర్ వైద్యుల కోణం లోనూ, ప్రజల కోణంలోనూ చూస్తే, తమ తోటి స్టాఫ్ అయినా ఒక వైద్యురాలు అత్యంత వేదనాభరితంగా, నిస్సహాయ స్థితిలో లైంగిక దాడికి గురై ప్రాణాలను కోల్పోయింది. ఇది వైద్యులూ, ప్రజలూ జీర్ణం చేసుకోలేకపోతున్నారు. పోలీసుల నుండి, ప్రభుత్వం నుండి మానవత్వంతో కూడిన స్పందన రావాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా కొన్ని ప్రయత్నాలు జరగడం జూనియర్ వైద్యులకూ, తీవ్రమైన దిగ్భ్రాంతిని కలిగించాయి. సంబంధిత కాలేజీ ప్రిన్సిపాల్‌ని సస్పెండ్ చేయాల్సింది. కానీ ప్రభుత్వం తనను సస్పెండ్ చేయకుండా మరో మెడికల్ కాలేజీకి ప్రిన్సిపాల్‌గా బదిలీ చేసింది. దాంతో పాటు, బాధితురాలు ఆత్మహత్య చేసుకుందని ఆత్మహత్య కథనాలు అల్లి శవ దహనం కూడా వీలైనంత వేగం చేయించేసి డబ్బు ఆశ కూడా చూపించే ప్రయత్నాలు జరిపించడం పట్ల జూనియర్ వైద్యులకు విపరీతమైన కోపం ఉంది. అత్యాచారాలకు వ్యతిరేకంగా బలమైన చట్టం చేసినంత మాత్రాన ఇవి పరిష్కారం కావు. తమ డిమాండ్లు నెరవేరే వరకు, బాధితురాలికి న్యాయం జరిగే వరకు ఆందోళనలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ' "కోల్‌కతా పోలీస్ కమిషనర్, రాష్ట్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి, ఆరోగ్య సేవల విభాగం డైరెక్టర్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌లను తొలగించాలి" అని వారు డిమాండ్ చేశారు. మహిళలను గౌరవించే సామాజిక, సాంస్కృతిక విప్లవం నిరంతరం జరగాలి. ప్రభుత్వం కోణంలో చూస్తే, వైద్యులు హాస్పిటల్‌కి చాలా అవసరం. పేదలే ప్రభుత్వాసుపత్రులకు వస్తారు. డబ్బున్న వారూ, మధ్యతరగతీ సాధారణంగా ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తారు. జూనియర్ వైద్యుల సమ్మె హాస్పిటల్ సేవలో సమస్యలను తెచ్చి పెట్టింది. రోగులు సరైన ట్రీట్మెంట్ లేక నిస్సహాయ స్థితిలో పడిపోవడం కూడా జరుగుతుంది. ఓపిడీలలో సరైన ట్రీట్మెంట్ దొరకడం లేదు. ఈ కారణాలన్నీ చూపిస్తూ, ప్రభుత్వం జూనియర్ వైద్యుల్నీ, మెడికల్ ట్రైనీలనూ వెంటనే తమ పనుల్లో చేరమని అభ్యర్థిస్తోంది. ఇక ప్రభుత్వం తరఫున వాదన ఏమిటంటే, పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. కేసు సీబీఐ చేతుల్లోకి వెళ్లింది. సీబీఐ తన పని తాను చేసుకుంటోంది. కోర్టుల ఆధ్వర్యంలో కేసు నడుస్తోంది. మహిళల మీద అత్యాచారాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం శాశ్వత పరిష్కారాల కోసం అపరాజిత చట్టాన్ని కూడా వీలైనంత తక్కువ సమయంలో తీసుకొచ్చింది. మహిళల సెక్యూరిటీ కోసం పాలనా పరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంది. మహిళా పోలీసుల్ని రాత్రి వేళల్లో నియమించబోతోంది. దాదాపు 7,000 మంది మూక ఆగస్టు 14 రాత్రి హాస్పిటల్ మీద పడి జూనియర్ వైద్యులను భయభ్రాంతులకు గురి చేశారు. ఇదంతా కూడా పాలనా యంత్రాంగం ఆశీర్వాదం లేకుండా జరుగుతుందా ? అన్న ప్రశ్న జూనియర్ వైద్యులకు మాత్రమే కాదు, ప్రజలకు కూడా వస్తోంది. అందుకే, జూనియర్ వైద్యులు సంబంధిత ప్రిన్సిపల్‌ని సస్పెండ్ చేయమని కోరుతున్నారు. అలానే, పూర్తిగా వైఫల్యం చెందిన పోలీస్ కమిషనర్‌ను కూడా తొలగించమని కోరుతున్నారు. దాంతో పాటు బాధితురాలికి జరిగిన అన్యాయం పట్ల సరైన న్యాయబద్ధమైన పరిష్కారం కోరుతున్నారు. ప్రభుత్వం నుండి సంతృప్తికరమైన సమాధానం రానంతవరకు సమ్మె ఆగేది లేదని జూనియర్ వైద్యులు చెబుతున్నారు. ఈ రెండు ఇలా ఉంటే, దగ్గర్లో దుర్గా పూజా కారణంగా అతిపెద్ద మార్కెట్ మిస్ చేసుకుంటున్న వ్యాపార వర్గాలు అత్యంత ఆందోళనలో ఉన్నాయి. దుర్గా పూజ ఒక పూజ మాత్రమే కాదు. కొన్ని వేల కోట్ల రూపాయల వ్యాపారం. ఈ వర్గం కూడా అత్యంత ఆవేదనలో ఉంది. ఈ వ్యాపారం మీద ఎన్నో వేలమంది ఉపాధి కోసం ఆధారపడి ఉన్నారు. అందుకే ఈ వర్గం కూడా కోపంతో ఉంది. సుదీర్ఘ కాలంలో ఏ ప్రభుత్వం ఉన్నా సరే, ఏ పార్టీ ఉన్నా సరే అనైతిక శక్తులు, అవినీతికర శక్తులు ఆ పార్టీలో ప్రవేశించడం, ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగించడం మనకు తెలిసిందే. నేడు బెంగాల్‌లో కూడా అదే కనిపిస్తుంది. ఉపాధ్యాయుల నియామకం విషయంలో విపరీతమైన అవినీతి ఇంతకుముందు చూశాం. అప్పుడైనా సరే, పాలకవర్గం జాగ్రత్త పడాల్సింది. దాంతో పాటు హాస్పిటల్లలోనూ, రోడ్లమీద పర్మనెంటు పోలీసుల నిర్వహణ తగ్గి, కాంట్రాక్టు సెక్యూరిటీ గార్డ్స్ నియామకం పెరిగింది. సివిక్ వాలంటీర్ల నియామకం పెరిగింది. వీరి జీతాలు చాలా తక్కువ. ఒక పెద్ద మెడికల్ కాలేజ్ పర్మనెంట్ పోలీసుల నిర్వహణలో ఉండడం వేరు. చూసీ చూడని కాంట్రాక్టు గార్డుల నియామకంలో, నిర్వహణలో ఉండడం వేరు. మన పాలకవర్గాలు చాలా రాష్ట్రాల్లో ప్రజలకు ఉచితాలను అలవాటు చేసి ప్రజల్లో ప్రశ్నించే స్వభావం, నిరసించే గుణం తగ్గించేశారు. ఇలాంటి ప్రజావ్యతిరేక ఆర్థిక విధానాలు ప్రపంచ బ్యాంకు సలహాలతో ముందుకు నడుస్తాయి. కాబట్టి, మనం వుయ్ వాంట్ జస్టిస్ అన్నప్పుడు ఒకవైపు బాధితురాలికి సరైన న్యాయం అందాలి.

మరోవైపు, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రతి హాస్పిటల్‌లోనూ సెక్యూరిటీలో కాంట్రాక్టు ఉద్యోగులను పూర్తిగా తగ్గించి పర్మనెంట్ పోలీసుల చేతుల్లోకి వెళ్లాలి. అందుకోసం, పోలీసుల నియామకాలు యుద్ధ ప్రాతిపదికన జరగాలి. మహిళల మీద అత్యాచారాలకు వ్యతిరేకంగా బలమైన చట్టం చేసినంత మాత్రాన ఇవి పరిష్కారం కావు. ప్రజా వ్యతిరేక విధానాలను తొలగించి, ప్రజానుకూల విధానాలు రావాలి. అలానే, ప్రజల్లో సామాజిక, సాంస్కృతిక చైతన్యం పెరగాలి. మహిళల పట్ల చులకన భావం, మహిళలని అవమానించే భాష వాడకం తగ్గాలి. అవతలి మహిళను గౌరవించే సంస్కృతి పెరగాలి. అందుకు నిరంతరంగా సాంస్కృతిక రంగంలో మార్పు జరగాలి. అలానే, మన సినిమాల్లో హీరోల ప్రవర్తన హీరోయిన్ పట్ల అత్యంత చులకన భావంతో ఉంటుంది. వాడే భాష కూడా అలాగే ఉంటుంది. దాన్నే బాగా ప్యాక్ చేసి ఒప్పించే తప్పుడు విలువలు అత్యంత ప్రాచుర్యంలో ఉన్నాయి. ఇలాంటి సినిమాలు చూడకుండా నిరసన తెలియజేయడం కూడా రావాలి. ఇలా సామాజిక, సాంస్కృతిక విప్లవం నిరంతరం జరగాలి. అప్పుడే వుయ్ వాంట్ జస్టిస్ ఉద్యమానికి న్యాయం జరుగుతుంది.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పీఏసీ ఫైట్

**హైదరాబాద్-సూర్య వాస్తవం**

తెలంగాణలో హాట్ టాపిక్.. పీఏసీ చైర్మన్ అంశం. అవును.. నిన్నటి నుంచి పీఏసీ చైర్మన్ పదవిపై రాజకీయ రగడ కంటిన్యూ అవుతుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. అయితే కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం నైతికమా? అనైతికమా? టెక్నికల్ టర్మ్స్ ఏం చెబుతున్నాయి? పబ్లిక్ అకౌంట్స్ కమిటీ.. సింపుల్‌గా ఖంఅ.. ఈ కమిటీకి చైర్మన్‌గా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని నియమిస్తూ అసెంబ్లీ సెక్రటరీ బులెటిన్ రిలీజ్ చేశారు. నిజానికి అసెంబ్లీ రూల్స్ ప్రకారం బీఆర్ఎస్ పార్టీ నుంచి ముగ్గురు సభ్యులను ఖంఅకి ఎన్నుకోవాల్సి ఉంది. ఇప్పుడు కాంగ్రెస్ ముగ్గురు సభ్యులను ఎన్నుకుంది. వేముల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, అరికెపూడి గాంధీని ఎన్నుకుంది. అయితే అరికెపూడి గాంధీ కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో. ఇదేక్కడి న్యాయం అని ప్రశ్నిస్తోంది బీఆర్ఎస్.. ఇది సభా సంప్రదాయాలు, సభా మర్యాదలు, సభా నియమావళిని పట్టించుకోనట్టే అంటూ అంతెత్తు ఎగిరిపడుతోంది. నిజానికి పీఏసీ చైర్మన్ పదవిని ప్రధాన ప్రతిపక్షానికి ఇస్తారు. కానీ ఇప్పుడు టెక్నికల్‌గా అరికెపూడి గాంధీ బీఆర్ఎస్ పార్టీకి చెందినవారే. ఆయనపై అనర్హత వేటు వేయాలని ఇప్పటికే స్పీకర్‌ను కోరింది బీఆర్ఎస్ పార్టీ.. కాబట్టి.. ఆయన పేరుకు కాంగ్రెస్‌లో ఉన్నా.. ఆయన బీఆర్ఎస్‌కు చెందిన సభ్యుడే.. అందుకే ప్రతిపక్ష పార్టీకి చెందిన వ్యక్తికే ఇచ్చాం కదా అని చెప్పకనే చెబుతోంది కాంగ్రెస్ పార్టీ.. నిజానికి ఇది బీఆర్ఎస్‌కు మాస్టర్ స్ట్రోక్.. నిజానికి బీఆర్ఎస్ హరీష్‌రావు పేరును సలహా చేసింది. అయితే వ్యూహాత్మకంగా గాంధీ పేరును తెరపైకి తీసుకొచ్చి ఆయనకు పదవిని కట్టబెట్టింది. అయితే తనకిచ్చిన పీఏసీ చైర్మన్‌గా బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తాననంటున్నారు ఆరికెపూడి గాంధీ.. ప్రస్తుతం తాను ప్రతిపక్ష పార్టీలోనే ఉన్నాను కాబట్టి.. పీఏసీ పదవి ఇచ్చారని చెబుతున్నారు. అంతేకాదు అనర్హత వేటుపై కూడా ఆయన స్పందించారు. కోర్టు నిర్ణయం ఏదైనా తాను గౌరవిస్తానని చెబుతున్నారు. అయితే ఈ విషయంలో నిజంగా బీఆర్ఎస్‌కు విమర్శించే హక్కు ఉందా? ఈ క్వశ్చన్‌కి ఆన్సర్ లేదనే చెప్పాలి. ఎందుకంటే ఇలాంటి సంస్కృతిని స్టార్ట్ చేసింది బీఆర్ఎస్ పార్టీనే కాబట్టి. 2018 ఎన్నికల్లో గెలిచిన తర్వాత కేసీఆర్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ నేతలకు పీఏసీ పదవిని ఇవ్వలేదు కనీసం కోరినా పట్టించుకోలేదు. అప్పుడు బీఆర్ఎస్‌కు మిత్రపక్షంగా ఉన్న మజ్లీస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీకే పీఏసీ చైర్మన్ పదవిని కట్టబెట్టారు. ఇదేక్కడి న్యాయమని ప్రశ్నిస్తే.. అసలు కాంగ్రెస్‌కు ప్రధాన ప్రతిపక్ష హోదానే లేదని వాదించింది బీఆర్ఎస్.. ఆ తర్వాత కాంగ్రెస్ శాసనసభాపక్షాన్ని విలీనం చేసుకుంది. మరి ఇప్పుడేమో కాంగ్రెస్ అన్యాయం చేసిందంటూ నెత్తి నోరు బాదుకుంటుంది. అసలు ఈ ట్రెండ్‌ను సెట్ చేసింది మీరే కదా అనే విషయాన్ని మర్చిపోతే ఎలా అంటున్నారు కాంగ్రెస్ నేతలు. తప్పును తప్పు అని చెప్పడానికి ఓ అర్హత ఉండాలి.. మనం ఏ తప్పు చేయనివారమై ఉండాలి. అప్పుడే మనకు అడిగే హక్కు ఉంటుంది. దబాయించేందుకు అధికారం ఉంటుంది. కానీ ఇప్పుడు బీఆర్ఎస్ ఆ పరిస్థితిలో లేదు.. బీఆర్ఎస్ ఒక మాట మాట్లాడితే.. కాంగ్రెస్ నేతలు వంద మాట్లాడుతున్నారు. ఆ రోజు మీరు చేసినప్పుడు రైట్ అయినప్పుడు. ఈ రోజు రాంగ్ ఎలా అవుతుంది అని నిలదీస్తున్నారు. టెక్నికల్‌గా మేము చేసింది తప్పు కాదు. రాజ్యాంగం ప్రకారమే నడుచుకున్నామన్న లాజిక్‌ను అయితే తెరపైకి తీసుకొస్తున్నారు కాంగ్రెస్ నేతలు..

# రేవంత్‌కు మాస్ ఇమేజ్...

**హైదరాబాద్-సూర్య వాస్తవం**



ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి తన సన్నిహితుల వద్ద తరచూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నోటి నుంచి ఒక మాట వినిపిస్తూ ఉంటుందని చెబుతారు. "ముఖ్యమంత్రిని అవుతామని ఎప్పుడైనా అనుకున్నామా? దేవుడి పుణ్యమా అని అయ్యాం, భయపడుతూ కూర్చుకుంటే ఏ పని చేయలేం. వచ్చిన అవకాశాన్ని విడిచిపెట్టొద్దు. పాలనలో మన ముద్ర వేద్దాం. అనవసర భయాలకు పోవద్దు. మంచి చేసుకుంటూ పోదాం. ఏది జరిగితే అది జరుగుతుంది" అని వ్యాఖ్యానించేవారట. నిజానికి ఈ తెగింపే రేవంత్ కు కొత్త ఇమేజ్ ను తెచ్చి పెట్టిందని చెప్పాలి. రేవంత్ పాలనను తీసుకుంటే.. బోలెడన్ని సంచలన నిర్ణయాలు తీసుకోవటం కనిపిస్తుంది. అధికారంలో ఉన్నంత కాలంలో పాలన మీద తనదైన ముద్ర వేయాలన్న తహతహ రేవంత్ లో ఎక్కువగా కనిపిస్తుందని చెబుతారు. అందుకు తగ్గట్లే రేవంత్ తీరు ఉందని చెప్పాలి. ఎయిర్ పోర్టు మెట్రో కావొచ్చు.. మూసీ ప్రక్షాళన కావొచ్చు.. ఫోర్త్ సిటీ కావొచ్చు. ఇలా చెప్పుకుంటూ పోతే వినూత్నంగా ప్లాన్ చేసి.. హైదరాబాద్ ఇమేజ్ ను గ్లోబల్ చేయాలన్న పట్టుదల కనిపిస్తూ ఉంటుంది. ఈ కోవలోనే తెర మీదకు వచ్చింది హైడ్రా. విపత్తుల వేళ సాయం చేసేందుకు.. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించేందుకు వీలుగా ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థ ముఖ్యమంత్రి రేవంత్ కు సరికొత్త ఇమేజ్ ను తీసుకురావడమే కాదు.. ఆయనకు ఒకలాంటి మాస్ ఇమేజ్ ను తీసుకొచ్చింది. రేవంత్ ప్రభుత్వ గ్రాఫ్ విషయానికి వస్తే.. కొన్నిసార్లు అప్.. మరికొన్నిసార్లు డౌన్ అన్న పరిస్థితి. అందుకు భిన్నంగా హైడ్రా పుణ్యమా అని రేవంత్ సర్కారు గ్రాఫ్ దూసుకెళుతోంది. హైడ్రా పని తీరు మీద ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు మాత్రమే కాదు.. పాలకులు సైతం ఫోకస్ చేస్తున్నారు. హైడ్రా వ్యవస్థ ఏర్పాటు వివరాల్ని తమకు షేర్ చేయాలని కోరుతున్న పరిస్థితి. మంచి పని చేయాలన్నప్పుడు చాలానే అడ్డంకులు ఎదురవుతూ ఉంటాయి. అలాంటి వాటిని పట్టించుకోకుండా.. పని మీదే ఫోకస్ తప్పించి ఇతర ఒత్తిళ్లకు తలొగ్గదన్న సీఎం రేవంత్ క్లారిటీతో హైడ్రా అధికారులు దూసుకెళుతన్నారు. మొత్తంగా పాలనలో ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్న సర్కారుకు.. హైడ్రా అనుకోకుండా ఒక ఆయుధంగా మారటమే కాదు.. సీఎం ఇమేజ్‌ను భారీగా పెంచేసిందని చెప్పాలి.

# తెలంగాణ పున: నిర్మాణమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

## సీఎం రేవంత్



**హైదరాబాద్-సూర్య వాస్తవం:** తెలంగాణ పునర్‌నిర్మాణమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ పోలీస్ అకాడమీలో 547 మంది సబ్ ఇన్‌స్పెక్టర్ల పాసింగ్ అవుట్ పరేడ్‌లో బుధవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కని పెంచిన తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చేలా యువత సక్రమమైన దారిలో నడవాలన్ని ఆకాంక్షించారు. ఉద్యోగాల కల్పనకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని, టిజిపిఎస్సిలో అక్రమాలకు తావు లేకుండా ఆ సంస్థను ఇప్పటికే పూర్తిగా ప్రక్షాళన చేశామని తెలిపారు. ఈ ఏడాదిలోనే మరో 35 వేల ఉద్యోగల భర్తీ చేస్తామన్నారు. గడిచిన తొమ్మిదేళ్లలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెలవేరలేదని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ పనితీరుపై యువకులకు ఎలాంటి అనుమానాలు అక్కర్లేదని అన్నారు. కొందరు చెడు వ్యసనాలకు అలవాటు పడి డ్రగ్స్‌ను విచ్చలవిడిగా సరఫరా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో కొత్తగా చేరిన వారు డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యాప్తంగా డ్రగ్స్, గంజాయి వ్యసనాలకు స్థానం ఉండకుండా చేయాలన్నారు. ఇప్పటికే 22 లక్షల మంది రైతులకు రుణ మాఫీ చేశామని గుర్తు చేశారు.

# వరదల సమయంలోనే టిడిపి ప్రభుత్వం విఫలం

## - మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** వరదల సమయంలోనే టిడిపి ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. బుధవారం వైఎంఆర్ కాలనీలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కేవలం 5 లక్షల మంది విజయవాడ ప్రజలను కాపాడటంలో టిడిపి ప్రభుత్వం విఫలమైందని, నాడు కరోనా సమయంలో వైసీపీ ప్రభుత్వం 5 కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలను కాపాడిందని గుర్తు చేశారు. గత వారం రోజులుగా విజయవాడ పట్టణానికి జరిగిన నష్టానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ అందరినీ కలిచి వేసిందని, ఈ విపత్తు ఏర్పడడానికి కారణం ప్రకృతా పాలకుల అని ఆలోచించాలన్నారు. తన అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకే చంద్రబాబు బోటు డ్రామా ఆడుతున్నారని, బోటు ఢీకొనడం వలన ప్రకాశం బ్యారేజ్ డ్యామేజీ అవుతుందనడం అవివేకమన్నారు. వాతావరణ శాఖ, రెవిన్యూ అధికారుల ఆదేశాలు బేఖాతరు చేయడం అసమంజమన్నారు. వాతావరణ శాఖ, రెవెన్యూ అధికారులు పెద్ద ఎత్తున వర్షం వస్తుందని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారని, కానీ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించలేదన్నారు. బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించడమే ఈ ప్రజా, ఆస్తి నష్టానికి కారణం అన్నారు.

చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వరదలకు అప్రమత్తమవ్వడంలో, ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడలో, పునరావాస చర్యలు చేపట్టడంలో విఫలమైందని విమర్శించారు. ప్రజలకు కావలసిన సౌకర్యాలు లేవన్నారు. కరకట్ట మీద ఉన్న చంద్రబాబు నాయుడు ఆస్తులు మునిగిపోకుండా ఉండటానికో ఓ మీడియా, పత్రిక (ఆంధ్రప్రభ కాదు) అధినేత రాధాకృష్ణ ఆస్తులు మునిగిపోకుండా ఉండటానికో ప్రజలను ఇక్కట్లకు గురి చేయడం సరికాదని వివరించారు. తెలిసి 47 మంది మరణించారని ఈ మరణాలకు ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రభుత్వమే కారణమని తెలియక ఇంకా ఎంతమంది మరణించారో తెలియదన్నారు. ప్రమాదం సంభవించాకైన ఏ మేరకు సహాయక చర్యలు అందించిందని చూస్తే వేలమంది ప్రజలు విమర్శిస్తున్నారన్నారు. అపన్న హస్త అందించాల్సిన ప్రభుత్వమే విఫలమైతే ప్రజలకు రక్షణ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. వరద బాధితులను నిలబెట్టేందుకు కావలసిన అన్ని వసతులకు విరాళాలు సేకరించినందుకు పిలుపు ఇవ్వాలని, జగన్మోహన్ రెడ్డి పిలుపునిస్తే 175 నియోజకవర్గాల్లో వైసీపీ నాయకులు ముందుకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం లో భాగస్వామి అయిన బిజేపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, కౌన్సిలర్లు పాతకోట మునివంశీధర్ రెడ్డి, గరిశపాటి లక్ష్మిదేవి, గుర్రం లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, మత్తు, మాదకద్రవ్యాల అవగాహన సదస్సు

## - విద్యార్థులకు సూచనలు




**మైదుకూరు - సూర్య వాస్తవం:** కడప జిల్లా వివిధ స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో, వీరబ్రహ్మేంద్ర ఆశ్రమం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాలకొండయ్య సహకారంతో, ఖాజీపేట ఏపీ మోడల్ స్కూల్ కాలేజ్ విద్యార్థులకు గంజాయి, మత్తు, మరియు మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మాదకద్రవ్యాల నిర్మూలన పక్షోత్సవాలలో భాగంగా మూడవ రోజు జరిగింది. ముఖ్య అతిథులుగా ఖాజీపేట సీఐ మోహన్, రిటైర్డ్ డీఎంహెచ్ఓ డాక్టర్ గుణశేఖర్, స్టెప్పు సీఈవో సాయి గ్రేస్ నిర్మలా పాల్గొన్నారు. సీఐ మోహన్ తన ప్రసంగంలో యువత ఎక్కువగా మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని, దానివల్ల సమాజంలో అసాంఘిక కార్యకలాపాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తులో ఉన్న యువకులు ఇతరులతో అసభ్యంగా ప్రవర్తించడం, దొంగతనాలు చేయడం వంటి ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. మాదకద్రవ్యాల సరఫరాదారులు మరియు వినియోగదారులు ఇద్దరూ శిక్షార్హులని, ప్రభుత్వ నార్కోటిక్స్ చట్టాలు ఈ విషయంలో చాలా కఠినంగా అమలవుతున్నాయని తెలిపారు. డాక్టర్ గుణశేఖర్ మాట్లాడుతూ, మత్తు పదార్థాలకు బానిసైన విద్యార్థులు, యువత చదువును నిర్లక్ష్యం చేస్తూ తమ భవిష్యత్తును చీకట్లో నెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల ప్రభావంతో అనారోగ్య సమస్యలు, మానసిక సమస్యలు, మరియు వ్యక్తిత్వ వికాసంలో మార్పులు రావడం వల్ల వారి జీవితాలు దారుణంగా మారిపోతున్నాయని హెచ్చరించారు. సాయి గ్రేస్ నిర్మలా మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, నైతిక విలువలు, మంచి నడవడికలను పెంపొందించుకోవాలని, సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. విద్యార్థులు తమ జీవితంలో ఉన్న లక్ష్యాలను సాధించడంలో మత్తు పదార్థాలు పెద్ద అడ్డంకిగా నిలుస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సు ద్వారా విద్యార్థులకు గంజాయి, మత్తు, మరియు మాదకద్రవ్యాల ధ్వంసకారి ప్రభావాలను వివరించడంతో పాటు, ఈ పదార్థాలకు దూరంగా ఉండడంలో సమాజానికి, కుటుంబాలకు వారు అందించే ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయనరసింహ, జూటూరు విజయ్ కుమార్, శివశంకర్, గంజికుంట నాగరాజు, ప్రేమ్ కుమార్, అశోక్, పాపనా రాజశేఖర్ వంటి ప్రముఖులు పాల్గొన్నారు.



### ఉపాధి హామీ సామాజిక తనిఖీల్లో

# ఘోరంగా బయటపడిన అక్రమాలు

## - ఏపీ డి రవికుమార్




**రైల్వే కోడూరు- సూర్య వాస్తవం:** రైల్వే కోడూరు మండలంలో పనిచేస్తున్న ఉపాధి హామీ సిబ్బంది విధుల్లోనూ కొలతల్లోనూ పూర్తిస్థాయిలో అవకతవకలు అక్రమాలకు పాల్పడ్డవారి మీద విరుచుకుపడ్డారు. పద్ధతులు మార్చుకోకుంటే టి ఏ , సిబ్బందికి ఎఫ్ఎ లకు పూర్తిస్థాయిలో చర్యలు ఉంటాయని ఉపాధి హామీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవికుమార్ అన్నారు. బుధవారం రైల్వేకోడూరు మండల అభివృద్ధి కార్యాలయంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉప్పరపల్లి, కుక్కల దొడ్డి, బుడుగుంట పల్లి, బొజ్జువారిపల్లి గ్రామాలలో ఉపాధి హామీ పనులలో పూర్తిస్థాయిలో కొలమానాలు , టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఎన్నో అవక తవక లు జరిగాయని వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఏపీ డి సిబ్బందిని హెచ్చరించారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపాధి హామీ పనులలో చాలావరకు అక్రమాలు జరిగాయని వారిపై తప్పక విచారణ జరుగుతుందని అన్నారు. అదేవిధంగా నిధులు రికవరీ , అక్రమాలను వెలుగులోకి తెచ్చి వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జాషువా, ఏపీవో ఉమామహేశ్వరరావు, ఉపాధి హామీ సిబ్బంది సర్పంచులు దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, దార్ల చంద్రశేఖర్, రామకృష్ణారెడ్డి, ఆనాల కవితా చెంగల్ రెడ్డి, పలువురు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# విషం తాగి రైతు ఆత్మహత్యాయత్నం..

## -విషమించిన పరిస్థితి...



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం :** విషం తాగి రైతు ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డ ఘటన బుధవారం నిమ్మనపల్లె మండలంలో జరిగింది. ఎస్సై తిప్పేస్వామి కథనం మేరకు.. మండలంలోని చల్లావాండ్లపల్లెకు చెందిన రైతు చంద్రశేఖర్ (46)ను దాయాదులు పొలానికి వెళ్లేందుకు దారి ఇవ్వకుండా గత కొన్నేళ్లుగా వేధిస్తున్నారు. దాయాదులుపెట్టే ఇబ్బందులు తాళలేక రెవిన్యూ అధికారులను పలుమార్లు ఆశ్రయించి దారి కొలిపించుకున్నాడు. అయినప్పటికీ దయాధులు పదే పదే దారిని అడ్డగించి వేధిస్తుండడంతో బావి వద్ద పంటలు సాగు చేసుకో లేకపోతున్నాడు.

కుటుంబ భారం రోజురోజుకు కష్టమవుతుండడంతో దయాధులపై విరక్తి చెంది పొలం వద్దే విషం తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. కుటుంబీకులు గమనించి బాధితున్ని వెంటనే మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి అతనికి మెరుగైన వైద్యం అందించిన ఆరోగ్యం కుదుటపడలేదు. దీంతో కుటుంబీకులు డాక్టర్ల సలహా మేరకు రైతును తిరుపతి రూయకు తరలించినట్లు తెలిపారు. ఘటనపై నిమ్మనపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

## - ఎంపీపీ రాజేంద్రనాద్ రెడ్డి

**వీరబల్లి - సూర్య వాస్తవం:** రాజంపేట పార్లమెంట్ సభ్యులు వైయస్ఆర్సీపీ పార్లమెంట్ ఫ్లోర్ లీడర్ గౌరవ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదిన సందర్భంగా బుధువారం వీరబల్లె ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వీరబల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంచడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు ప్రభుత్వ ఆసుపత్రిలో పేదల మధ్య జరుపుకోవడం చాల సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు సేవా మార్గాన్ని ఎంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్డిఎస్ చైర్మన్ సురేంద్రారెడ్డి, డాక్టర్ జియా ఉల్లా, వై ధర్మారెడ్డి, తాటిగుట్ల వెంకటసుబ్బారెడ్డి,బుజ్జి భాషా, మంజునాథ, వెంకటచలమా రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీలాపురం ఎంపీటీసీ నాయినేని సుబ్బరాయుడు మృతి

## - నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



**దువ్వూరు- సూర్య వాస్తవం:** దువ్వూరు మండలం నీలాపురం ఎంపీటీసీ సభ్యులు, దాసరి పల్లె గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు నాయినేని సుబ్బరాయుడు అనారోగ్య సమస్యలతో స్వర్గస్తులైనారు. ఆయన భౌతిక కాయాన్ని మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి సందర్శించారు. బుధవారం రఘురాం రెడ్డి దాసరి పల్లె గ్రామానికి వెళ్లి సుబ్బరాయుడు మృతదేహానికి పూలు మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని మాజీ శాసనసభ్యులు రఘురామిరెడ్డి సుబ్బరాయుడుని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు మండల ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి, వైకాపా నేతలు చిరాకి మహబూబ్ బాషా బొంతపల్లి వెంకట సుబ్బారెడ్డి,హెూహబ్, ముడుమాల శివశంకర్ రెడ్డి, చంద్రబాబులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుడిపాడు విద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపిక



**మైదుకూరు - సూర్య వాస్తవం:** ప్రొద్దుటూరు ఉన్నటువంటి అనిబిసెంట్ మున్సిపల్ హై స్కూల్ ఏర్పాటు చేసిన సెప్టెంబర్ నెల 8న ఆదివారం జరిగిన జిల్లాస్థాయి పరుగు పందెంలో బాష అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జె. మహబూబ్ బాష 200 మీటర్స్ అండర్ 20, మొదటి స్థానం , 100 మీటర్స్ మూడో స్థానం స్థానం కైవసం చేసుకున్నాడు. కడప జిల్లా భాష అథ్లెటిక్స్ ఫౌండేషన్ వారి చేతుల మీదగా జె. మహబూబ్ బాష సర్టిఫికెట్ తీసుకోవడం జరిగింది. సెప్టెంబర్ నెల 14,15,16వ తేదీలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరులో నిర్వహించబడే స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌కు ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాలశివ యోగేంద్ర మహారాజు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ బి సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్, కళాశాల ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ మా విద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపిక అవడం ఎంతో ఆనందంగా ఉందని అభినందనలు తెలపడం జరిగింది.

# మాదకద్రవ్యాల నిర్మూలన పోస్టర్ ఆవిష్కరించిన మైదుకూరు డిఎస్పి




**మైదుకూరు - సూర్య వాస్తవం:** కడప జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో 15 రోజులు పాటు జిల్లాలోని వివిధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల నిర్మూలన పక్షోత్సవాల "వాల్ పోస్టర్" మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ తమ కార్యాలయం నందు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎక్కువగా యువత సరదాల కోసం మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తమ డివిజన్ పరిధిలోని ఎక్కడైనా గాని మత్తు పదార్థాలు అమ్మిన ,సేవించిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడునని అన్నారు. డివిజన్ పరిధిలో ఎవరైనా గానీ అక్రమంగా మత్తు పదార్థాలు అమ్మిన మరియు తీసుకున్నా దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ సమాచారం అందిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. చేయి చేయి కలిపి మత్తు రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సయ్యద్ ఆసం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు వాగ్దాడం శివశంకర్, ఇమ్మడిశెట్టి సతీష్ బాబు, హుస్సేన్ సాబ్ లు పాల్గొన్నారు.



## అంగన్వాడీ లబ్ధిదారులకు క్విజ్ పోటీలు

**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం :** అనంతపురం రాణినగర్ అంగన్వాడీ కేంద్రం – 4లోని లబ్ధిదారులకు అంగన్వాడీ టీచర్ లక్ష్మీనరసమ్మ ఆధ్వర్యంలో బుధవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. పోషన్ మాహ్ కార్యక్రమంలో భాగంగా నెల రోజుల పాటు అంగన్వాడీ కేంద్రాల్లో రకరకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా చిన్నారులు, కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలకు క్విజ్ పోటీలు నిర్వహించగా వారంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. పౌష్టికాహారం, రక్తహీనత నివారణ గురించి, చౌక ధరకు అందుబాటులో లభించే పోషక పదార్థాల గురించి చక్కగా వివరించారు. బిడ్డ కడుపులో పడినప్పటి నుంచి ప్రసవం అయ్యాక, ఆ తరువాత మూడేళ్ల వరకు ఎలాంటి ఆహారం ఇవ్వాలని అంశాన్ని టీచర్ లక్ష్మీనరసమ్మ వివరించారు.

## వరుసగా మూడో రోజు వరద బాధితులకు ఆర్థిక సహాయం



**పామిడి- సూర్య వాస్తవం :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి మండలసమన్వయకర్త ఆర్ ఆర్ రమేష్, తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో వరుసగా మూడవ రోజు వరదబాధితుల కొరకు ధాన్యం సేకరణ కొన సాగించడం జరిగింది. ఈ సందర్భంగా పామిడి పట్టణంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు పలు వార్డుల్లో తిరిగి ప్రజలతో స్వచ్ఛందంగా ధాన్యం, వస్తువులను స్వచ్ఛందంగా సేకరించారు.. ఈ కార్యక్రమంలో బొమ్మ మోహన్. అప్పన్నగారి కుమార్.సుంకప్ప. శ్రీరాములు. నల్లబోతుల శ్రీనివాసులు. పత్రా శీనా. టపాల్. షేక్షా. వెంకటరమణ. గాదిలింగప్ప. తిమ్మప్ప. శేఖర్. నిరంజన్. జగన్ గౌడ్. కొండాపురం రఫీ. బెస్త హరి, టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు...

## టిడిపి కార్యకర్తకి ఘన నివాళులు



**పామిడి- సూర్య వాస్తవం:** బుధవారం పామిడి పట్టణం ఆముదాల వీధి నందు 15 వ వార్డ్ మాజీ వార్డ్ మెంబర్ గుజ్జర్ రామచంద్ర రావు అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి మండల సమన్వయకర్త ఆర్ ఆర్ రమేష్ రామచంద్రరావు స్వగృహానికి వెళ్లి ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి అనంతరం అంత్యక్రియల నిమిత్తం ఆర్. ఆర్.రమేష్ 5000 రూపాయలు, పత్రా శీను మిత్ర బృందం 5000 రూపాయలు రామచంద్ర రావు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బొమ్మ మోహన్, పత్రా శీనా, షేక్ష, వన్నూరు, శేఖర్, వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా ఎస్పీని కలిసిన పోలీస్ ఆఫీసర్ సంఘం సభ్యులు పెద్దయ్య

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్‌ని అనంతపురం జిల్లా14 బెటాలియన్ అధ్యక్షులు , ఏపీ రాష్ట్ర పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ సంఘం సభ్యుడు పెదయ్య బుధవారంనాడు ఎస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పెద్దయ్య ఎస్పి కి మొక్క ను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



ఏపీఎస్పీ నుండి కన్వర్షన్ సంబంధిత విషయాలపై చర్చించారు. అనంతరం పెద్దయ్య మాట్లాడుతూ 14వ బెటాలియన్ కమాండెంట్‌గా ఉన్నప్పుడు ఎస్పీ పి జగదీష్ చేసిన సేవలు మరువలేనిది అని సిబ్బంది వెల్ఫేర్ , బెటాలియన్ అభివృద్ధి కి ఆయన చేసిన నిరంతర కృషి ఎప్పటికీ గుర్తుండిపోయేదని ఆయన పేర్కొన్నారు.

# కొల్లకుంట ఘటనలో ఇద్దరిపై కేసుల నమోదు

**- శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న వెల్లడి- ఇలాంటి సంఘటనలు ఎవరిని ఉపేక్షించం ..- చట్టం దృష్టిలో అందరూ సమానమే ..**

**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం :** వినాయకుని ఊరేగింపు సమయంలో కొల్లకుంట గ్రామంలో నిన్నటి రోజు (మంగళవారం )చోటు చేసుకున్న సంఘటనలో ఇరువురుపై కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు. కొల్లకుంటలో జరిగిన గొడవలను పోలీసులు సీరియస్‌గా తీసుకున్నామన్నారు.

గ్రామంలోఎలాంటి గొడవలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. వినాయకుల ఊరేగింపు సమయంలో ఇలాంటివి ఎక్కడైనా పునరావతమైతే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. ఊరేగింపు



సమయాలలో అందరు సమయస్ఫూర్తి పాటించి ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలని సూచించారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని ఎవరిని ఉపేక్షిం చమన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావతమైతే పోలీస్ శాఖ పరంగా గట్టి చర్యలు తీసుకోవడమే కాక అటువంటి గ్రామాలను గుర్తించి ఆ గ్రామాలలో వచ్చే ఏడాది వినాయక విగ్రహ ఏర్పాట్లకు పోలీసుల నుండి అనుమతులు మంజూరు విషయంలో ఆలోచిస్తామన్నారు. హిందూపూరంలో ఈ నెల 13న జరిగే శోభాయాత్ర వినాయక ఊరేగింపు కార్యక్రమాన్ని కూడా అందరు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ తెలిపారు.

# చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలి

**- ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు ఎన్ రమణా రెడ్డి**
**- బుధవారం నాడు ఎస్ టి యు సమస్యల సేకరణ**



**అనంతపురం -సూర్య వాస్తవం:** సభ్యత్వ స్వీకరణ కార్యక్రమంలో భాగంగా గుత్తి మండలములో ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలలో సభ్యత్వాన్ని స్వీకరించడమైనది. ఈ సంధర్భంగా గుత్తి రైల్వే బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు స్పోర్ట్స్ మెటీరియల్ వాలీ బాల్స్, షటిల్ బ్యాట్స్, షటిల్ కాక్స్, టెన్ని కాయిట్ రింగ్స్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమక్షంలో ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు ఎన్ రమణా రెడ్డి గుత్తి ఎస్ టి యు నాయకత్వంలో పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రమణా రెడ్డి గ మాట్లాడుతూ చదువు తో పాటు బాలికలు క్రీడలలో రాణించాలని జిల్లా, రాష్ట్ర స్థాయిలో పాల్గొని పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలన్నారు.వారికి ఎస్ టి యు సంఘము ఎల్లప్పుడూ తోడు గా ఉంటుందన్నారు. అలాగే ప్రభుతము ఉద్యోగులకు ,ఉపాధ్యాయులకు 12 వ పి ఆర్ సి ని ప్రకటించే ముందుగా ఐ ఆర్ ప్రకటించాలని, పి ఎఫ్, ఎ పి జి ఎల్ ఐలోన్లు, ఫైనల్ పేమెంట్ లను, ఆర్జిత శెలవుల నగదును ఇవ్వాలని కోరడమైనది. విద్యా రంగాన్ని బెంబేలెత్తిస్తున్న జి ఓ 117ను రద్దు చేయాలని, ఉన్నత పాఠశాలల్లో సమాంతర మాధ్యమాన్ని (తెలుగు,ఆంగ్లము) ప్రవేశ పెట్టాలని ప్రస్తుతము చేపట్టిన పని సర్దుబాటులోని లోటు పాట్లను సరిదిద్దాలని జిల్లాకు మారు మూల ఉన్నటు వంటి మండలాల్లో ఇంకనూ పాఠశాలలలో ఖాళీగా ఉన్న పోస్టులకు విద్యా వాలంటీర్ పోస్టులను ఇవ్వాలని ప్రభుతాన్ని కోరడ మైనది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎన్ రమణా రెడ్డి, పాఠశాల ప్రధనోపాధ్యాయు లు సీతా రామాంజనేయులు, జిల్లా ఆర్థిక కార్యదర్శి జి ప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్ మాదన్న, రమణయ్య, జిల్లా నాయకులు డేనియల్, రామాంజనేయులు, సురేష్ కుమార్, శంకరయ్య, సూర్య ప్రకాశ్ రెడ్డి, మండల నాయకులు బసవరాజు, ఆసీఫ్, ఓబులేసు, శివశంకర్, కృష్ణ మూర్తి, మద్దయ్య మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విజయవాడ వరద బాధితులకు బాసటగా టిడిపి తమ్ముళ్లు

**పామిడి రూరల్ -సూర్య వాస్తవం:** గుంతకల్ నియోజకవర్గం పామిడి మండలం లో ఇటీవల అకాల వర్షాలతో అతలా కుతలం అయిన విజయవాడ వరద బాధితులకు బాసటగా నిలవాలని సదుద్దేశంతో గుంతకల్లు శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు, పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు బాధితులకు బియ్యం, పప్పు దినుసులు వంటి నిత్యావసర సరుకులను పామిడి మండలం నీ లూరు ,వంక రాజు కాలవ టిడిపి నాయకులు ప్రజల నుంచి సేకరించడానికి ఆర్. ఆర్.రమేష్ సౌజన్యంతో వాహనం ఏర్పాటు చేయడం జరిగింది. ఉదయం నుంచి అన్ని ఏరియాలో తిరిగి ప్రజల సహాయం తో బియ్యం, బేడలు తదితర నిత్యావసర వస్తువులు నాయకులు సేకరిస్తూ ఉన్నారు స్వచ్ఛందంగా తమకు తోచిన విదంగా సహాయం చేస్తూ మానవత్వం చాటుకుంటున్నారు.



## రాచమల్లు సోదరుల ఆధ్వర్యంలో అన్నదానం

**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** వినాయక నగర్ వినాయకుని విగ్రహం వద్ద బుధవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక వినాయక నగర్ నందు శ్రీ వినాయక ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద శ్రీ రాచమల్లు సోదరులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన గణనాధునికి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అక్కడికి విచ్చేసిన ప్రజలకు అన్నప్రసాదం దగ్గర ఉండి వడ్డించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు ప్రజలను వినాయక స్వామి ఆశీస్సులు ఎల్లవేళల వుండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు, ఉత్సవ కమిటీ వారు పాల్గొన్నారు.

# కొత్త తరానికి సాహితీ బాటలు వేసిన దువ్వూరి

**- ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి**

**మైదుకూరు - సూర్య వాస్తవం:** కవిగా, రచయితగా, విమర్శకులుగా, ప్రసిద్ధులైన 'కవి కోకిల' దువ్వూరి రామిరెడ్డి సంప్రదాయ రీతులను మిళితం చేసి కొత్త తరానికి సాహితీ బాటలు వేసిన' కర్షక కవి' అని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. కడప రాజీవ్ కల్చరల్ క్లబ్ లో బుధవారం ఉదయం వైయస్సార్ జిల్లా రచయితల సంఘం వారు దువ్వూరి రామిరెడ్డి 77వ వర్థంతిని నిర్వహించారు.మొదట ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తర్వాత మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ దువ్వూరి వారి శైలి



ప్రత్యేకమైందని,ఆయన కలకండ వంటి కమ్మని కావ్యాలు రాయడమే కాకుండా, అరబిక్ భాషల నుండి ఎన్నో గ్రంథాలను నవ్య రీతిలో ఆంధ్రీకరించిన ఘనుడని, ఆయనకు 1929లో విజయవాడ ఆంధ్ర మహాసభ ద్వారా' కవి కోకిల 'బిరుదు ప్రధానం చేశారని అన్నారు. విశ్రాంత అధ్యాపకులు డాక్టర్ పాలెం వేణుగోపాల్ ప్రసంగిస్తూ దువ్వూరి రాసిన కృషీవలుడు అద్భుతమైన కావ్యమని, అందులో వ్యవసాయదారుల స్థితిగతులు గొప్పగా చిత్రించారని, ఆయన రచించిన పానశాల తాత్విక నేపథ్యంతో గొప్పగా రాయబడిందని అన్నారు. చరిత్రకారులు కల్లూరి బాలయల్లారెడ్డి మాట్లాడుతూ దువ్వూరి వారు రసిక జనానందం, అహల్యానురాగాలు మొదలైన ప్రబంధాలతో పాటు కర్షక విలాసం, జలధాంగన, కుంభ రాణ,సీతా వనవాసం మొదలైన నాటకాలు రాశారన్నారు. దేవరశెట్టి గంగయ్య మాట్లాడుతూ... చిత్రనళీయం సినిమాకు కథ రాసి,దర్శకత్వం వహించిన మొట్టమొదటి తెలుగు కవి దువ్వూరి వారే అన్నారు. కార్యక్రమంలోరంగస్థల కళాకారులు దాసరి సుధాకర్, ప్రకాశం,పట్నం సుబ్బరాయుడు, బాల ఓబయ్య, తపలిస్ట్ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విఘ్నేశ్వర స్వామి నిమజ్జనం కోసం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధులకు ఆహ్వానం



**నందలూరు- సూర్య వాస్తవం:** మదన మోహనపురం గ్రామ పంచాయతీలోని చింతకాయలపల్లిలో శ్రీ విఘ్నేశ్వర స్వామి నిమజ్జనం కోసం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి అయిన మేడ విజే శేఖర్ రెడ్డిని, రాష్ట్ర ముదిరాజ్ బిసి డైరెక్టర్ మాజీ అయిన లక్ష్మీ నరసయ్యను. ప్రత్యేకంగా స్కూల్ కమిటీ చైర్మన్ అయినా వెంకట్రమణ ఆహ్వానించడం జరిగినది వారికి విఙ్ఞేశ్వర స్వామి సమీక్షంలో ప్రత్యేక పూజలు సేయించినారు. తరువాత గ్రామంలో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి గ్రామ ఉత్సవంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆడా మగా తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా గ్రామంలో ఒక పండగ లాగా ఈ ఉత్సవాన్ని జరుపుకున్నారు .మేడ విజయ్ శేఖర్ రెడ్డి గారు చాలా ఆనందం చెంది ఇటువంటి పండగ వాతావరణము కులమతాలకు కలయికగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసి ఉన్నారు. డ్రమ్ములతో మేళ తాళాలతో చాలా వైభవంగా ఈ కార్యక్రమంలో యువకులు చాలామంది పాల్గొన్నారు వారిలో సర్పంచి యానాది .కడప శ్రీనివాసులు .ఎంపీటీసీ పెంచలయ్య .చుక్క కొండయ్య. గ్రామ పెద్దలు అందరూ పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్లో చేరండి విద్యను కొనసాగించండి

**వీరబల్లి- సూర్య వాస్తవం:** వివిధ కారణాలవల్ల బడి మానివేసిన యువత చదువును కొనసాగించడానికి ఓపన్ స్కూల్లో ప్రవేశం పొందాలని ఓపెన్ స్కూల్ వీరబల్లి మండల కోఆర్డినేటర్ పల్లం రామచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు సామాజిక ఆర్థిక లేదా ఇతర కారణాలవల్ల సాంప్రదాయ పాఠశాలల్లో నమోదు చేసుకోలేని వారికి ఇది మంచి అవకాశం అన్నారు. ఈ విధానంలో పొందే సర్టిఫికెట్లు అన్నీ ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత కలవిగా ఉంటాయన్నారు 10వ తరగతిలో ప్రవేశం పొందుగోరేవారు తమ ఆధార్ కార్డు 9వ తరగతి వరకు చదివిన టిసి, బ్యాంక్ పాస్బుక్ మొదటి పేజీని జిరాక్స్ తీసుకొని రావాలని అన్నారు అలాగే ఇంటర్ చదివగోరేవారు పదవ తరగతి టీసీ, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్బుక్ మొదటి పేజీ జిరాక్స్ తో మరియు 200ల రూపాయల రుసుముతో సెప్టెంబర్ 15లోగా లేదా 200ల రూపాయల అపరాధ రుసుముతో సెప్టెంబర్ 25వ తేదీ లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. వివరాలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీరబల్లిని సంప్రదించాలన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ షేక్ హుస్సేన్‌ని కలిసిన రెడ్యం

**- సంబంధిత వైద్యులు డాక్టర్ క్రాంతి, డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి లతో చర్చించిన రెడ్యం**



**మైదుకూరు -సూర్య వాస్తవం:**
మాజీ ఎమ్మెల్సీ ప్రముఖ కవి షేక్ హుస్సేన్ (సత్యాగ్ని) తీవ్ర అనారోగ్యంతో కడప నగరంలోని హెూలీ స్టిక్ ఆసుపత్రిలో ఐసియులో చికిత్స పొందుతున్నారు వైసీపీ నేత ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి మంగళవారం రాత్రి ఆస్పత్రిలో పరామర్శించారు, సంబంధిత వైద్యులు డాక్టర్ క్రాంతి, డాక్టర్ శ్రవణ్ కుమార్‌రె డ్డిలతో చర్చించి సరైన వైద్య సేవలు అందించాలని కోరారు ఆయన త్వరితగతిన కోలుకోవాలని అల్లాను ప్రార్థించినట్లు రెడ్యం తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి నేట్లపల్లి శివరామ్ యాదవ్,రెడ్యం శ్రీకాంత్ రెడ్డిలు పాల్గొన్నారు.

## కళా భూషణ్ అవార్డు ఆనందకరం

**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** తనకు కళా భూషణ్ అవార్డు దక్కడం



ఆనందకరమని శ్రీ చౌడేశ్వరి ఆర్ట్స్ అసోసియేషన్ కళా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కంభం పామిలేటి (కళాకారులు) ఒక ప్రకటనలో తెలిపారు. గత 42 సంవత్సరముల నుండి జానపద కళా రంగంలో నాటక రంగంలో తాను చేసిన కృషిని గుర్తించి కర్ణాటక రాష్ట్రం బళ్ళారి కల్చరల్ యాక్టివిటీస్ అసోసియేషన్ వారు 15:09: 2024 ఆదివారం ది భీమప్పశెట్టి వారి పేరిట (జాతీయ ప్రశస్థి)''కళా భూషణ్'' అవార్డు ప్రకటించారు ఆ సంస్థ వారికి ప్రత్యేక ధన్యవాదములు, మరియు మొదటి నుంచి తన వెన్ను తట్టి నన్ను ప్రోత్సహించిన గురువులకు తనకు సహాయ సహకారాలు అందజేసిన దాతలకు పెద్దలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

# ఉచిత ఇసుక ఉత్తదే : డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

**వేంపల్లి-సూర్య వాస్తవం:** రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం ఉత్తదే అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు.వేంపల్లిలో బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ కొండ నాలుకకు మందు వేస్తే అసలు నాలుక ఊడిపోయింది అన్నట్లు తయారయింది టిడిపి కూటమి ప్రభుత్వ ఉచిత ఇసుక విధానం అని తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. సీనరేజి చార్జీలు,జీఎస్టీ,లోడింగ్ చార్జీలు,రవాణా చార్జీలు అన్నీ కలిపి తడిసి మోపెడ వుతున్నాయన్నారు. గతంలో ట్రాక్టర్ ఇసుక 3వేల రూపాయలకు దొరికేది.ఇప్పుడు 5వేల రూపాయలు అయిందన్నారు. గతంలో లారీ ఇసుక 12వేల రూపాయలకు దొరికేది.ఇప్పుడు 15 వేల రూపాయలు అయిందని ఉచితం కాదు. సరసం కాదు.ధర ఎక్కువ



అయిందన్నారు. నేతి బీర కాయలో నెయ్యి వుండదు, ప్రభుత్వ ఉచిత ఇసుక పాలసీలో ఉచితం వుండదని తెలిపారు.ఇంటి పేరు కస్తూరి వారు - ఇంటిలో గబ్బిలాల మోత అన్నట్లుందని ఎద్దేవ చేశారు. గొరుచుట్టు మీద రోకటి పోటు అన్నట్లు ఒక వైపు ధర పెరిగింది,మరొక వైపు సామాన్య వినియోగదారులకు ఇసుక అందుబాటులో లేదని ఇసుకే బంగార మాయరా అన్నట్లు తయారయిందన్నారు. పర్యవసానంగా నిర్మాణరంగం స్తంభించిపోయింది. సిమెంట్, కడ్డీల వ్యాపారాలు దెబ్బతిన్నాయి. పనులు లేక కూలీలు, వలస కూలీలు లబోదిబోమంటున్నారని.... ఇప్పటికైనా చంద్రబాబు ప్రభుత్వం ఇసుక వినియోగదారులకు సరసమైన ధరకు ఇసుక అందుబాటులో దొరికే విధంగా చర్యలు తీసుకోవాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

## పవర్ లిఫ్టింగ్ పోటీలలో

# గెలుపొందిన నాగరాజుకు సన్మానం

**వీరబల్లి -సూర్య వాస్తవం:**
ప్రభుత్వ జూనియర్ కళాశాల వీరబల్లి నందు జరిగిన సమావేశంలో పూర్వపు విద్యార్థి 2017-2019 బ్యాచ్ కు సంబంధించిన కొర్లగుంట నాగరాజు అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో 390 కిలోల బరువును ఎత్తి అంతర్జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించినందుకు మా కళాశాల ప్రిన్సిపల్ అజమతుల్లా, అధ్యాపకులు ఘనంగా సన్మానించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులలో పట్టుదల, కృషి ఉంటే దేనినైనా సాధించవచ్చునని ఇందుకు నిదర్శనం మన నాగరాజు అని కొనియాడారు. అలాగే ఒలంపిక్ క్రీడలలో పథకం సాధించాలని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భాస్కర్ మాట్లాడుతూ మారుమూల గ్రామీణ పేదరిక కుటుంబం నుండి



అంతర్జాతీయ స్థాయిలో పవర్ లిఫ్టింగ్ లో విజయం సాధించి గోల్డ్ మెడలను సాధించడం హర్షించదగ్గ విజయమని విద్యార్థులకు తెలియజేశారు. వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు చంద్రశేఖర్ రెడ్డి, మాట్లాడుతూ నాగరాజును ప్రతి విద్యార్థి, ఆదర్శంగా తీసుకొని విద్యలో గాని, ఆటల పోటీల్లో గాని, తమ ప్రతిభను కనబరిచాలని విద్యార్థులకు తెలియజేశారు. అలాగే ప్రిన్సిపాల్ అజమతుల్లా ,అధ్యాపకుల ఆధ్వర్యంలో నాగరాజును శాలువాలతో, పూలమాలతో, ఘనంగా సన్మానించడం జరిగింది. చరిత్ర అధ్యాపకులు భాస్కర్, వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు చంద్రశేఖర్ రెడ్డి ఇద్దరూ కలిసి 4000 రూపాయలు బహుమానం ఇచ్చి ప్రోత్సహించడం జరిగింది. సన్మాన గ్రహీత నాగరాజు మాట్లాడుతూ ఆర్థికంగా నన్ను ప్రోత్సహిస్తే మరిన్ని పథకాలు సాధిస్తానని తెలియజేశారు.మరి ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అరుణమ్మ,చంద్రశేఖర్, రమేష్ రాజు, ప్రసాద్, పూర్వపు విద్యార్థులు,కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




## మట్టి, నీటి నమూనాలకు ప్రాధాన్యత

**-ఉల్లి లో సమగ్రయాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ**



**దువ్వూరు, సూర్య వాస్తవం :** మట్టి, నీటి నమూనాలపై రైతులు ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టి ,మట్టి, నీటి నమూనాలను చేయించుకోవాలని శాస్త్రవేత్తలు తెలియజేశారు. బుధవారం మైదుకూరు మండలంలోని వనిపెంట డాక్టర్ వైయస్సార్ ఉద్యానవనం కృషి విజ్ఞాన కేంద్రంలో వికసిత భారత్ వంద రోజుల కార్య క్రమములో భాగంగా కె.వి.కె వనిపెంట నందు ఉల్లి పంటపై సమగ్య యాజమన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. కెవికె అధిపతి డాక్టరు. యం.బాలక్రిష్ణ యుజమాన్య పద్ధతులు, సిందీయ ఎరువుల ఆవశ్యకత, మట, నీటి నమూనాల పరీక్షల ప్రాముఖ్యత, గురించి విశ్లేషించారు. డాక్టర్ ఫిరోజ్ హుసేన్, శాస్త్రవేత్త (ఉద్యాన విభాగం) ఉల్లి, రకాలు, నారుమడి పెంపకం, విత్తనశుద్ది గురించి వివరించారు. డాక్టరు యం. శ్రీ విద్యారాణి, శాస్త్రవేత్త (విస్తరణ విభాగం) ఉల్లిలో చీడ,పీడల సదుస్యలు, వాటి నివారణ మార్గాలను వివరించారు. గృహ విజ్ఞాన శాస్త్ర వేత్త డాక్టర్. బి.ఎస్. కాంతిశ్రీ విలువ ఆధారిత ఉల్లి ఉత్పత్తుల గురించి సవివరంగా తెలుయ చేవారు. ఆదర్శరైతు ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమములు 100 రోజుల వికసిత భారతి యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు, విధి విదానాలను వివరించారు. బాల నరసింహరెడ్డి ఛైర్మెన్ వనిపెంట ఈ శిక్షణా కార్య క్రమముపై తన విలువైన సందేశాలను రైతులకు క్లుప్తంగా తెలియజేశారు.నేడు అనగా 12 వతేదీ గురువారం పసుపు పంటపై సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమము ఉంటుందని డాక్టరు బాలకృష్ణ తెలియచేసారు. శిక్షణ కార్యక్రమంలో 70 మంది రైతులు హాజరై శాస్త్రవేత్తలు చెప్పిన సూచనలు సలహాలను తెలుసుకున్నారు.

## కల్లూరు విలేజ్ హెల్త్ క్లినిక్ ను సందర్శించిన ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** ఉప జిల్లా వైద్య , ఆరోగ్య శాఖధికారి డాక్టర్ శాంతికళ బుధవారం మండలంలోని కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని తాళ్లమాపురం విలేజ్ హెల్త్ క్లినిక్‌ను, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామ



స్థాయిలో వైద్య సేవలు ఎలా అందుతున్నయని ప్రజలని అడిగి, విలేజ్ హెల్త్ క్లినిక్ నందు వైద్య సేవలు ఇస్తారని, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ద్వారా మీ గ్రామానికి డాక్టర్ వచ్చి అన్ని రకాల ఆరోగ్య సమస్యలు చూసి తగిన మందులు ఇస్తారని కావున ప్రజలు అందరు ఉపయోగించుకోవాలని, ప్రస్తుతం వర్షాకాలం కావున వ్యాధులు వ్యాప్తి వుంటుందని ముఖ్యంగా జ్వరాలు ఎక్కువగా వస్తాయని వివరించారు. కావున జ్వరం వచ్చిన వెంటనే రక్త పరీక్ష చేసుకొని తగిన మందులు వేసుకొని అలాగే దోమలు వృద్ధి చెందకుండ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అలాగే నీరు నిల్వ లేకుండా చేసుకోవాలని, నీటిలో లార్వ లేకుండా ఫ్రై డే డ్రై డే ను పాటించాలని, దోమలు కుట్టకుండ దోమతెరలు ,రెపలంట్స్ వాడి ఆరోగ్యం గా వుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివప్రసాద్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, సూపర్ వైజర్ విజయకుమారి, సి హెచ్ ఓ వెంకటేష్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణనాయక వెళ్లిక

**- ఐదవ రోజు సాగుతున్న గణనాధుని నిమజ్జనం**

**ప్రొద్దుటూరు-సూర్య వాస్తవం:** పట్టణంలోని పలు ప్రాంతాలలో కొలవుదీరిన బొజ్జగణపయ్యలను కొందరు ఉత్సవ కమిటీల వారు బుధవారం నిమజ్జనానికి తరలించారు. ఉదయం విశేష పూజా



కార్యక్రమాలను నిర్వహించి భక్తిశ్రద్ధలతో పూజించారు. మధ్యాహ్నం కొందరు కమిటీల వారు భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఐదవ రోజు సందర్భంగా బొజ్జగణపయ్య విగ్రహాలను ట్రాక్టర్లలోకి ఎక్కించి డప్పు వాయిద్యాలు, బాణసంచా పేలుళ్ల మధ్య రంగులు చల్లుకుంటూ పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. ఉట్టికొట్టు కార్యక్రమం, డప్పువాయిద్యాలకు నృత్యం చేస్తూ ఆనందంగా గడిపారు. దారి వెంబడి భక్తులు కాయా కర్పూరాలను నైవేద్యంగా సమర్పించి మంగళహారతులు ఇచ్చారు. పెన్నానదీ, చాపాడు సమీపంలోని కాలువ, కామనూరు వద్ద ఉన్న కుందూనదిలో విగ్రహాలను ఇక సెలవంటూ వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేశారు. కాగా నిమజ్జనం నిర్వహించే ప్రాంతాలలో పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

## ప్రభుత్వ సాంఘిక సంక్షేమ

# బాలికల వసతి గృహా ఆకస్మిక తనిఖీ

### - ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్



**శాంతి పురం - సూర్య వాస్తవం:** శాంతిపురం మండలంలోని రాళ్ళబూదుగూరు, దండికుప్పం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాలను ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ ఆకస్మిక తనిఖీ చేశారు రాళ్ళబూదు గూరులోని బాలికలవసతి గృహంలో పిల్లలు ఉన్న ప్రతిగదిని, వంటగది, భోజనశాలను పరిశీ లించారు అలాగే వివిధ సమస్యలపై అధికారులు అడిగి తెలుసుకున్నారు, బాలికల హాస్టల్‌లో పైకప్పు పెచ్చులూడి పిల్లలపై పడుతున్నాయని, బాత్రూం సౌకర్యం లేక పిల్లలు ఇబ్బంది పడుతున్నారని, బోరు ఉన్న నీటి సౌకర్యం లేదని, పారిశుద్ధంలోపించి పాములు క్రిమికీటకాలు వస్తుంటాయని, హాస్టల్ వార్డెన్ కృష్ణవేణి చెప్పుకొచ్చారు, అలాగే పంచాయతీ సర్పంచ్ లక్ష్మీ మురుగేష్ పంచాయతీ నిధులతో 15 రోజులకొకసారి నీళ్లట్యాంకు, ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు చేపడుతున్నామని వికాస్ మర్మత్‌కు తెలియజేశారు.

స్థానిక నాయకులు మాట్లాడుతూ ముఖ్యంగా ఆడపిల్లలు ఉంటున్న ఈ హాస్టల్ లో ప్రతి రెండు రోజులకు ఒకసారి అధికారులు తనిఖీ చేయాలని పూర్తిగా దెబ్బతిన్న వసతి గృహాన్ని మరమ్మతులు చేయాలని ఈ హాస్టల్‌లో పారిశుద్ధ్యం లోపించిందని, హాస్టల్ ప్రధాన రహదారి పక్కన రాళ్లుమట్టివేసి రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నాయని, హాస్టల్ పక్కనే పట్టుగూళ్ల పరిశ్రమ ఉండటంతో వాటి ద్వారా వచ్చే దుర్వాసనతో పిల్లలు రోగాల బారిన పడుతున్నారని, స్థానిక పి.హెచ్.సి లో వైద్యులు ఉండటం లేదని ప్రతిరోజు రోగులు వచ్చి డాక్టర్ లేక ఇబ్బంది పడుతున్నారని పిర్యాదు చేశారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ త్వరలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టే ప్రజాదర్బార్ కార్యక్రమంలో రాళ్లబూదుగూరు గ్రామంలో ప్రతిసమస్యను తెలుసుకొని సమస్యలను తీరుస్తానని , తక్షణసహాయం హాస్టల్ మరమ్మత్తుల కోసం 10 లక్షల రూపాయలు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో పి.ఆర్.డి.ఈ గురువారెడ్డి, మండల అభివృద్ధి అధికారి ఏ ఆర్ కుమార్, ఏ.ఎస్ డబ్ల్యూ ఏ.ఈ. మనోజ్ఞ, ఏ.ఎస్.డబ్ల్యూ ఓ.మీనాక్షి, ఏ.ఈ.కృష్ణయ్య,గ్రామ ప్రధాన కార్యదర్శి వనిత, గ్రామ సర్పంచ్ లక్ష్మీ మురుగేష్, స్థానిక నేతలు, జయరాజ్, కలీమ్,మురళి నారాయణ,సుల్తాన్, పాల్గొన్నారు.



## మిథున్ రెడ్డి 48వ జన్మదిన వేడుకలు

**బంగారుపాలెం -సూర్య వాస్తవం :** చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో, యువనేతరాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి 48 వ జన్మదిన వేడుకలు ఘనంగా, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం నిర్వహించారు. బంగారుపాళ్యం ప్రధాన హాస్పిటలలో "కేక్ కటింగ్" చేసి వృద్దులకు, అక్కడికి విచ్చేసిన వారికి కేక్, స్వీట్లు పంచిపెట్టారు. తదుపరి పేదలకు మధ్యాహ్నం భోజన సదుపాయం సుమారు 60 మందికి కల్పించారు. కార్యక్రమంలో జిల్లా సేవాదల్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, జిల్లా యూత్ సెక్రెటరీ మణి రాజ్, గోపి, జస్వంత్, ఉమాపతి, తదితరులు పాల్గొన్నారు.

## 49మంది గ్రామ/వార్డు మహిళా పోలీసులకు కౌన్సెలింగ్

### - జిల్లా వ్యాప్తంగా పోస్టింగులు కేటాయింపు : జిల్లా ఎస్పీ



**చిత్తూరు -సూర్య వాస్తవం :** జిల్లా వ్యాప్తంగా గ్రామ/వార్డు మహిళా పోలీసు ఉద్యోగార్థులకు బుధవారం నిబంధనలు అనుసరించి కౌన్సెలింగ్ ప్రక్రియ ద్వారా వారు కోరుకున్న చోటుకు పోస్టింగులు కేటాయించిన జిల్లా ఎస్పీ.జిల్లా పోలీసు కార్యాలయములో గల కాన్ఫరెన్స్ హాల్ నందు చిత్తూరు జిల్లా ఎస్పీ నిర్వహించిన ఈ కార్యక్రమానికి 140 మంది హాజరయ్యారు. ముందుగా వీరికి పోస్టింగుల కేటాయింపునకు ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలు గురించి జిల్లా ఎస్పీ అవగాహన కల్పించారు. ఆ తర్వాత కౌన్సెలింగ్ ప్రక్రియను ప్రారంభించారు. పోస్టింగు కోరుకునే ఉద్యోగార్థి తన స్వగ్రామం/వార్డు ఉండే సచివాలయం కాకుండా ఇతర సచివాలయాలను కోరుకోవాలని సూచించారు. అంతేకాకుండా ఖాళీగా ఉన్న సచివాలయాల ఆప్షన్లను ప్రొజెక్టర్ డిస్ప్లే పై ఉంచి ఒక దానిని ఎంపిక చేసుకోమని ఉద్యోగార్థులకు అవకాశమిచ్చిన ఎస్పీ.దీంతో ఉద్యోగార్థులు వారికి నచ్చిన చోటు కోరుకున్నారు. ప్రభుత్వ నిబంధనలు అనుసరించి ఉద్యోగార్థుల అభీష్టం మేరకు 49 మందికి పోస్టింగు కేటాయించారు.ఈ కార్యక్రమం లో డిపిఓ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కె.యం.వి. మోహన్ రావు, ఆఫీస్ సూపరింటెండెంట్ లు, క్లర్క్ లు, ఐటీ కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ల్యాడ్స్ కింద

# చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయండి

### - ప్రస్తుతం కొత్తగా మంజూరయ్యే పనులను త్వరగా గ్రౌండింగ్ చేయండి: జిల్లా కలెక్టర్



**చిత్తూరు- సూర్యా వాస్తవం :** గత ఐదు సంవత్సరాలలో ఎంపీ ల్యాడ్స్ కింద మంజూరైన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని , ప్రస్తుతం మంజూరైన పనులను త్వరితగతిన ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టిన, చేపట్టనున్న పనుల పురోగతి పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎంపీ ల్యాడ్స్ నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీలు, బస్ షెల్టర్లు, కమ్యూనిటీ హాల్స్ తదితర అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో భాగంగా ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందని ఈ దిశగా అధికారులు పనిచేయాలన్నారు. ఇందులో భాగంగా గతంలో ఎంపీ ల్యాడ్స్ కింద రూ.9 కోట్ల తో 172 పనులు మంజూరు కాగా ఆ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పనులు పూర్తయిన వెంటనే అందుకు సంబంధించిన పిల్లులు అప్లోడ్ చేయాలని ఇందుకు సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలన్నారు. ప్రస్తుతం ఎంపి ల్యాడ్స్ నిధులు ఒక కోటి 69 లక్షలతో 37 పనులు మంజూరు చేయడం జరిగిందని ఆ పనులను కూడా వెంటనే ప్రారంభించాలన్నారు.గతంలో మంజూరై పురోగతిలో ఉన్న పనులకు సంబంధించి పిఆర్, మున్సిపాలిటీలో చేపట్టిన పనుల పురోగతి పై సంబంధిత శాఖ అధికారులతో శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ ఈ విజయ్ కుమార్, సిపిఓ సాంబ శివా రెడ్డి, పి ఆర్ ఈఈ చంద్ర శేఖర్ రెడ్డి, డిపిఓ లక్ష్మి విభిన్న ప్రతిభావంతుల శాఖ అధికారి శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## కాణిపాకంలో చిన్న శేషవాహనం సేవలో

# ఐరాల మండల టిడిపి నాయకులు



**వైరాల - సూర్య వాస్తవం :** చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండలం, కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం చిన్న శేష వాహనం పై స్వామి వారి సేవలో ఐరాల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వి.గిరిధర్ బాబు రిషీ, ధరణి, దేవాజి, నాని, లవకుమార్ పాల్గొన్నారు. తదుపరి స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. చిన్నశేష వాహనంలో స్వామివారిని దర్శించు కోవడం మాకు ఎంతో భాగ్యం కలిగిందని వారు తెలిపారు.

## ప్రతి రైతు ఈకేవైసీని

# తప్పనిసరిగా చేయించుకోవాలి

### - ఈ క్రాప్ కు 15వ తేదీ వరకు గడువు
### - వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి



**దువ్వూరు- సూర్య వాస్తవం :** మండల పరిధిలోని అన్ని రైతుసేవ కేంద్రాల పరిధిలోని రైతులందరూ ఈకేవైసీని తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి పేర్కొన్నారు.బుధవారం మండల పరిధిలోని చిన్న సింగనపల్లె రైతుసేవ కేంద్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు.అనంతరం ఏఓ అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ దువ్వూరు మండలంలోని రైతులు పంటవేసిన ప్రతిఒక్కరూ ఈ క్రాప్( పంట నమోదు) చేయించుకోవాలని తెలిపారు.ఈనెల 15 తేదీ వరకుఈ క్రాప్ రైతులు చేయించుకోవాలని తెలిపారు.అలాగే పంట నమోదు చేయించుకున్న వారు, వారి సచివాలయ పరిధిలోని రైతుసేవ కేంద్రం వద్దకు వెళ్లి ఈకేవైసీని చేయించుకోవాలని తెలిపారు. ఈ కేవైసీ చేయిం చుకోకపోతే మీరు పంట నమోదు చేసిన,ఈ పంట నమోదు కార్యక్రమం పూర్తి కాదని ఆయన తెలిపారు. దీంతో ప్రభుత్వ ప్రయోజనాలు, అందకుండా పోయే ప్రయోజనం ఉందని తెలిపారు. కావున రైతులు మీ సమీపంలోని రైతుసేవ కేంద్రం వద్దకు వెళ్లి వ్యవసాయ అసిస్టెంట్ల వద్ద ఈ కేవైసీని చేయించుకోవాలని తెలిపారు. రైతుసేవ కేంద్రాలలో ఎరువులు నిల్వలు ఉన్నాయని,రైతులుసద్వినియంచేసుకోవాలని ఆయన సూచించారు. రైతుసేవకేంద్రం సహాయకులు, గంగా ఈశ్వరి, రైతులు పాల్గొన్నారు.

## వరద బాధితుల సాయం

### - రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమీ రూ.25వేలు విరాళం

**చిత్తూరు- సూర్యా వాస్తవం:** వరద బాధితుల సహాయార్థం బుధవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కి రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమీ స్కూల్ పుంగనూరు వారు రూ. 25,000/- చెక్కును సి. చంద్రమోహన్ రెడ్డి అందజేశారు.



## వరద బాధితులకు

# విజయభారతి విద్యార్థుల అండ..

### -ఎమ్మెల్యే చేతికి రూ.50 వేలు నగదు అందజేత...



**మదనపల్లె క్రైమ్ - సూర్య వాస్తవం :** భారీ వర్షాల ధాటికి సంభవించిన వరదల కారణంగా విజయవాడలో సర్వస్వం కోల్పోయిన బాధితులకు మదనపల్లి పట్టణంలోని విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు అండగా నిలిచారు. తాము దాచుకున్న ప్యాకెట్ మనీ రూ.50 వేలు పోగేసి కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ప్యాకెట్ మనీ ఖర్చు చేసుకోకుండా సేవా దృక్పథంతో అందజేయడం స్ఫూర్తి దాయకమన్నారు. విద్యార్థులను, ప్రిన్సిపాల్‌ను ఎమ్మెల్యే షాజహాన్ బాషా అభినందించారు. ప్రతి ఒక్కరూ పాఠశాల విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనంతరం డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూ... తమ పాఠశాల విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం ఆనందంగా ఉందన్నారు. వరద బాధితులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.



## 'లబ్బర్ బంతు'లో
# గ్రామీణ యువకుడిగా నటించా
## - హరీష్ కళ్యాణ్

'లబ్బర్‌బంతు' సినిమాలో గ్రామీణ యువకుడిగా, క్రీడా నేపథ్యంలో నటించాలన్న రెండు కోర్కెలు ఒకేసారి తీరాయని హీరో హరీష్ కళ్యాణ్ చెప్పారు. కథా రచయిత తమిళరసన్ పచ్చముత్తు దర్శకుడిగా పరిచయమవుతూ రూపొందించిన చిత్రంలో హరీష్ కళ్యాణ్, అట్టకత్తి దినేష్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సందర్భంగా హరీష్ కళ్యాణ్ మాట్లాడుతూ 'స్టోరీ వినగానే ఈ ప్రాజెక్టులోకి అడుగుపెట్టిన తొలి నటుడిని నేనే. ఇప్పటివరకూ నగరవాసిగానే నటించా. ఒక క్రీడా నేపథ్యం ఉన్న చిత్రం, గ్రామీణ యువకుడిగా నటించాలన్న కోరిక ఎప్పటి నుంచో ఉంది. ఈ కథలో ఈ రెండూ ఉన్నాయి. అందుకే మరో ఆలోచన లేకుండా ఓకే చెప్పేశాను. కథ సాగే గ్రామం, అక్కడి ప్రజలు, క్రికెట్ పైత్యంతో వీధుల్లో తిరిగే ఒక యువకుడు, స్టోరీని దర్శకుడు నరేట్ చేసిన విధానం ఇలా ప్రతి అంశం ఎంతగానో ఆకట్టుకుంటుంది. క్రికెట్ నేపథ్యంలో ఈ స్క్రిప్ట్ కొనసాగినప్పటికీ దాని చుట్టూ తిరిగే ఇతర పాత్రలకు కూడా ఎంతో ప్రాధాన్యత ఉంది. అందుకే క్రికెట్ నేపథ్యంలో గతంలో వచ్చిన చిత్రాలకు ఇది పూర్తి భిన్నంగా, వైవిధ్యభరితంగా ఉంటుంది' అని వివరించారు.



## 'విశ్వం' నుంచి ఫస్ట్ సాంగ్ రిలీజ్

హీరోగా గోపీచంద్, హీరోయిన్‌గా కావ్యథాపర్ కలిసి నటించిన చిత్రం 'విశ్వం'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, చిత్రాలయం స్టూడియోస్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన 'మొరాకన్ మగువా' అంటూ సాగే ఫస్ట్ లిరికల్ సాంగ్‌ను మేకర్లు విడుదల చేశారు. దసరాకు విడుదల కానున్న ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద రజనీకాంత్ వేట్టెయాన్‌తో పోటీపడనుంది. అక్టోబర్ 11న సినిమాను విడుదల చేయనున్నట్లు మేకర్లు ప్రకటించారు. జిషు సేన్ గుప్తా, నరేష్, సునీల్, ప్రగతి, కిక్ శ్యామ్, వెన్నెల కిశోర్ కీలకపాత్రలు పోషించారు.

## ఇంద్రకీలాద్రి అమ్మవారిని దర్శించుకున్న హీరో సాయిధరమ్ తేజ్



విజయవాడ : టాలీవుడ్ హీరో సాయిధరమ్ తేజ్ బుధ వారం ఇంద్ర కీలాద్రి అమ్మా వారిని దర్శిం చుకున్నారు. శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం ఆలయానికి విచ్చేసిన సాయి ధరంతేజ్‌కు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికి అమ్మవారి దర్శనం ఏర్పాటు చేశారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్ రామారావు ప్రసాదాలు, శేష వస్త్రం, చిత్రపటం అందజేశారు.

## 'దేవర'తో 'సత్యం సుందరం' సై!



జూనియర్ ఎన్టీఆర్, బాలీవుడ్ నటి జాన్వీకపూర్ నటించిన చిత్రం 'దేవర'. ఈ సినిమా ఈనెల 27న విడుదల కానుంది. అదేరోజు తమిళ హీరో కార్తీ, అరవిందస్వామి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'సత్యం సుందరం' కూడా అదేరోజు విడుదలకు సిద్ధమైంది. దీంతో ఇప్పుడు సర్వత్రా ఆసక్తి నెలకొంది. కార్తీ, అరవింద్‌స్వామి, రాజ్‌కిరణ్, శ్రీదివ్య వంటి ప్రధాన తారాగణం నటించిన చిత్రం 'మెయ్యళగన్'. హీరో సూర్య, జ్యోతిక దంపతులు తమ సొంత నిర్మాణ సంస్థ 2 డి ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ఈ సినిమాను నిర్మించారు. ప్రేమ్‌కుమార్ దర్శకుడు. తెలుగులో ఈ సినిమాను 'సత్యం సుందరం' పేరుతో విడుదల చేస్తున్నారు. తంజావూరు నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. ఇందులో కార్తీ పల్లెటూరి యువకుడిగా, అరవింద్ స్వామి నగరవాసిగా చూపించారు. వారిద్దరి మధ్య జరిగే సంఘర్షణే ఈ సినిమా.



# రాజ్ కుమార్ పాల్ హ్యాట్రిక్
## - ఆసియా హాకీ ఛాంపియన్స్ ట్రోఫీ సెమీస్‌లో భారత్

**హాంగ్జౌ(చైనా):** ఆసియా హాకీ ఛాంపియన్‌ట్రోఫీలో భారత్ వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసుకొని సెమీస్‌కు చేరింది. బుధవారం మలేషియాతో జరిగిన మ్యాచ్‌లో యువ స్ట్రయికర్ రాజ్‌కుమార్ పాల్ హ్యాట్రిక్ గోల్స్‌తో మెరిసాడు. దీంతో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ చైనా వేదికగా జరుగుతున్న హీరో ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ సెమీఫైనల్లోకి ప్రవేశించింది. బుధవారం మలేషియాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ 8–1గోల్స్ తేడాతో ఘన విజయం సాధించి వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసింది. తొలి మ్యాచ్‌లో చైనాను 3–0 తేడాతో మట్టికరిపించిన భారత్.. రెండో మ్యాచ్‌లో జపాన్‌ను 5–1 తేడాతో చిత్తు చేసింది. తాజాగా మలేసియాపై ఘన విజయంతో సెమీస్ బెర్త్ ఖాయం చేసుకుంది. ఆరు జట్ల మధ్య జరుగుతున్న ఛాంపియన్ ట్రోఫీలో టాప్–4లో నిలిచిన జట్లు సెమీస్‌కు చేరనున్నాయి. 16న సెమీస్, 17న ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

### రాజ్ కుమార్ హ్యాట్రిక్

మలేసియాతో మ్యాచ్‌లో రాజ్ కుమార్ పాల్ హ్యాట్రిక్ గోల్స్ సాధించాడు. 3, 25, 33వ నిమిషాల్లో రాజ్ కుమార్ గోల్స్ చేశాడు. భారత్ తరఫున రాజ్ కుమార్‌తో పాటు అరైజీత్ సింగ్ హుండల్ 6, 39 నిమిషంలో, జుగ్‌రాజ్ సింగ్ 7వ నిమిషంలో, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ 22వ నిమిషంలో, ఉత్తమ్ సింగ్ 40వ నిమిషంలో గోల్స్ కొట్టారు. మలేసియా సాధించిన ఏకైక గోల్‌ను అకీ ముల్లా అనువర్ 34వ నిమిషంలో సాధించాడు. ఈ టోర్నీలో భారత్ తమ తదుపరి మ్యాచ్‌ల్లో కొరియా, పాకిస్తాన్‌లతో తలపడనుంది. భారత్ 12న కొరియాతో, 14న పాకిస్తాన్‌తో తలపడనుంది.



## మూడేళ్ల తర్వాత టాప్-5లోకి రోహిత్
### - ఐసిసి టెస్ట్ ర్యాంకింగ్స్ విడుదల



**దుబాయ్:** అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) ప్రకటించిన టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టాప్–5లో చోటు దక్కించుకున్నాడు. ఐసిసి బుధవారం వెల్లడించిన టెస్ట్ ర్యాంకింగ్స్ బ్యాటర్ల జాబితాలో రోహిత్ శర్మ 751 రేటింగ్ పాయింట్లతో 5వ స్థానంలో నిలిచాడు. దీంతో సెప్టెంబర్ 2021 తర్వాత తొలిసారి రోహిత్ టాప్–5కు ఎగబాకాడు. ఇక విరాట్ కోహ్లీ, యశస్వి జైస్వాల్ కూడా తమ తమ ర్యాంకులను మెరుగుపరుచుకున్నారు. జైస్వాల్ 740పాయింట్లతో 6వ స్థానంలో, కోహ్లి 737పాయింట్లతో ఏడో స్థానంలో నిలిచారు. ఇంగ్లండ్-శ్రీలంక జట్ల మధ్య టెస్ట్ సిరీస్ ముగియడంతో ఐసిసి ర్యాంకింగ్స్‌ను వెల్లడించింది. ఇంగ్లండ్ ఆటగాడు జో రూట్ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అయితే, శ్రీలంకతో జరిగిన మూడో, చివరి టెస్ట్‌లో రెండుసార్లు విఫలం కావడంతో రేటింగ్ తగ్గింది. రూట్ 922 పాయింట్ల నుంచి 899 పాయింట్లకు పడిపోయినా అగ్రస్థానంలోనే ఉన్నాడు. ఇక న్యూజిలాండ్ ఆటగాళ్లు కేన్ విలియమ్సన్(859), డారిల్ మిచేల్(768) పాయింట్లతో రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు. స్టీవ్ స్మిత్(ఆస్ట్రేలియా) 757పాయింట్లతో 4వ స్థానంలో నిలువగా.. ఐదో స్థానంలో రోహిత్ ఉన్నాడు. టాప్ 10లో పాకిస్తాన్ వికెట్ కీపర్, బ్యాట్స్‌మన్ మహ్మద్ రిజ్వాన్(720) తొమ్మిదో స్థానంలో నిలిచాడు.

## అనంతపురం వేదికగా నేటి నుంచి
# దులీప్ ట్రోఫీ రెండో రౌండ్ పోటీలు



**అనంతపురం:** దులీప్ ట్రోఫీ రెండోరౌండ్ పోటీలు జరగనున్నాయి. తొలి రౌండ్ మ్యాచుల్లో ఇండియా–డిపై ఇండియా–సి జట్టు విజయం సాధించింది. అనంతపురం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలోని ఇండియా–సి జట్టు నాలుగు వికెట్ల తేడాతో శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని ఇండియా–డిపై ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లు అనంతపురం, బెంగళూరు వేదికగా జరిగాయి. గురువారం నుంచి జరిగే రెండో లీగ్ రెండు మ్యాచ్‌లు అనంతపురం వేదికగానే జరగనున్నాయి. ఇండియా–ఎ, ఇండియా–డి జట్ల మధ్య జరిగే ఒక మ్యాచ్ అనంతపురంలోని రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ స్టేడియంలో, ఇండియా–సి, ఇండియా–బి జట్ల మధ్య జరిగే రెండో మ్యాచ్ ఏసిఏ ఏడిసిఏ గ్రౌండ్‌లో జరగనుంది. ఇండియా–ఎ జట్టుకు మయాంక్ అగర్వాల్, ఇండియా–డి జట్టుకు శ్రేయస్ అయ్యర్, ఇండియా–బి జట్టుకు అభిమన్యు ఈశ్వరన్, ఇండియా–సి జట్టుకు రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్లుగా వ్యవహరించనున్నారు. బంగ్లాదేశ్‌తో జరిగే తొలి టెస్టుకు భారత జట్టును బిసిసిఐ ప్రకటించడంతో కేఎల్ రాహుల్, రిషబ్ పంత్‌తోపాటు ఆకాశ్ దీప్, యశ్ దయాల్ దులీప్ ట్రోఫీలో ఆడడం లేదు.

## ఆఫ్ఘన్, కివీస్ టెస్ట్ మూడోరోజు ఆట వర్షార్పణం

**నోయిడా:**

న్యూజిలాండ్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య జరగాల్సిన ఏకైక టెస్టు మ్యాచ్ మూడోరోజు ఆట కూడా వర్షం కారణంగా రద్దయ్యింది. తొలి రెండు రోజుల ఆట వర్షం కారణంగా పూర్తిగా తుడిచిపెట్టుకుపోగా.. బుధవారం జరగాల్సిన మూడో రోజు కూడా ఆట సజావుగా సాగలేదు.

నోయిడాలో జరగాల్సిన ఈ మ్యాచ్‌ను రాత్రి వర్షం కురవడంతో మూడోరోజు ఆటను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. మైదానంలోని డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల.. గ్రేటర్ నోయిడా మైదానంలో తడి ఆరడం ఆలస్యమైనట్లు సమాచారం. ఈ నెల 9 నుంచి 13 మధ్య నోయిడాలోని షాహీద్ విజయ్ సింగ్ పతీక్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగా ఈ టెస్టు జరగాల్సి ఉంది.



# 13 నుంచి ఆసార్-ఎ-షరీఫ్ ఉరుసు మహోత్సవాలు

## -13న గంధం, 14న ఉరుసు

**సిద్దవటం - సూర్యవాస్తవం:** ఈ నెల 13 నుంచి ఆసార్-ఎ-షరీఫ్ ఉరుసు మహోత్సవాలను నిర్వహించనున్నట్లు పీఠాధిపతి సయ్యద్ అబ్దుల్ అజీజ్ ఖాద్రి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన 13వ తేది శుక్రవారం గంధం రోజు మగరీబ్ నమాజు తరువాత ముతవల్లి ఇంటి నుండి గంధము తీసుకొని ఫకీర్ల మేళతో ఆసారే షరీఫ్ చేరి షిజర పఠించబడునన్నారు. గంధము అనంతరం ఫాతెహా ఖాని జరుగునన్నారు. సయ్యద్ అహమద్ దర్వేష్ షా ఖాద్రి (ఖుదిసిల్లాహు సిర్రహుల్ అజీజ్) సమాధి వద్ద షిజర పఠించబడునని ఫాతెహా ఖాని జరుగుతుందన్నారు. రాత్రి 9 గంటల నుండి మిలాదున్ నబీ ఉపన్యాసములు, నాత్ ఖ్వాని జరుగుతాయన్నారు. 14వ తేది శనివారం తెల్లవారుజామున 3:30 గంటల నుండి ఫజర్ నమాజ్ వరకు అసార్-ఎ-షరిఫ్ జియారత్ చూపించబడునన్నారు. అలాగే అసర్ నమాజ్ తరువాత నుండి ముతవల్లి వారు అసార్-ఎ-షరీఫ్ జియారత్, చూపించబడునన్నారు. గంధం, ఉరుసు రెండు రోజులు అన్నదానము నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున భక్తులు తరలి వచ్చి ఉరుసు మహోత్సములో పాల్గొని అసార్-ఎ-షరీఫ్ జియారత్ చేసి తరించవలసినదిగా కోరుచున్నామని పేర్కొన్నారు.

# బాలింతలకు చిరుధాన్యాల మిశ్రమం తప్పనిసరి

## - ఐసీడీఎస్ సీడీపీఓ సావిత్రమ్మ



**దువ్వూరు-సూర్య వాస్తవం :** గర్భిణీ స్త్రీలకు, బాలింత స్త్రీలకు చిరుధాన్యాల మిశ్రమం, పౌష్టిక ఆహారం తప్పనిసరని అని చాపాడు సెక్టార్ సిడిపిఓ సావిత్రమ్మ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని సంజీవరెడ్డిపల్లె 2 పోషణ మాసవోత్సవాల సందర్భంగా అంగన్వాడి కేంద్రం నందు చిరుధాన్యాలతో మిశ్రమ ఆహారం వండుకోవడము, ఆహార వండుకునే పద్ధతుల గురించి తెలిపారు. ఎక్కువగా వారంలో నాలుగు రోజులు ఆకుకూరలు ఆహారంలో తీసుకోవాలని, అదేవిధంగా కూరగాయలు సీజనల్ లో దొరికే పండ్లను ప్రతిరోజు తినడం వలన రోగ నిరోధక శక్తి కలిగి ఉండడం వలన అనారోగ్యానికి గురి కాకుండా ఉండడానికి దోహదపడుతుందని, ప్రతి రోజు కూడా ఒక మనిషి మూడు లీటర్లు మంచినీరు తాగడం వలన ఆరోగ్యంగా ఉంటారని, చిరుధాన్యాలు వాడడం వలన జీవనశైలిలో వస్తున్నటువంటి షుగర్, బిపి, క్యాన్సర్ వంటి జబ్బులకు గురికాకుండా ఉండడానికి సహాయపడతాయని తెలపడం జరిగింది. బాలింతలు తినే ఆహారం పైన వారి ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని తెలిపారు. తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని వారి పెరుగుదలకు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు సెక్టార్ సూపర్వైజర్ వరలక్ష్మి అంగన్వాడి కార్యకర్త కుమారి, ఆయా, గర్భవతులు బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దర్గాలో.. ప్రత్యేక ప్రార్ధనలు



**కడప -సూర్య వాస్తవం :** ఈ రోజు మద్దిమడుగు లో ఉన్న. సయ్యద్. షా. బాబా .నూరు. అలీ దర్గాలో.. ప్రత్యేకమైన ప్రార్ధనలు, స్వామివారిని దర్శించుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఎస్ అమీర్ బాబు, అనంతరం దర్గా పీఠాధిపతి సయ్యద్ గౌస్ అలీ వి ఎస్.అమీర్ బాబుని సన్మానించడం జరిగినది. వి ఎస్ అమీర్‌బాబు, మాట్లాడుతూ.... ప్రజలందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో కుల,మతాలకు అతీతంగా ఈ దర్గాను దర్శించుకొని ఆ దేవుని ఆశీస్సులు పొందాలని చెప్పి, రాష్ట్రంలోని ప్రజలందరూ సురక్షితంగా ఉండాలని చెప్పి దర్గాలో ప్రత్యేకమైన పూజలు చేయడం జరిగినది అని ఆయన మాట్లాడారు.కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, రాయల్ కరిముల్లా, దర్గా పీఠాధిపతులు, మత పెద్దలు, ముస్లిం, మైనార్టీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వృత్తి ధర్మాన్ని బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి

## - జాతీయ అటవీశాఖ అమరవీరుల సంస్కరణ దినోత్సవంలో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జిల్లా అటవీ శాఖ అధికారి సందీప్ రెడ్డి





**కడప -సూర్య వాస్తవం:**
వృత్తి ధర్మాన్ని బాధ్యతాయుతంగా నిర్వర్తించడంతో పాటు మన ప్రాణాలకు ముప్పు రాకుండా విధి నిర్వహణను బాధ్యతను నిర్వర్తించాలని జాతీయ అటవీశాఖ అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జిల్లా అటవీ శాఖ అధికారి సందీప్ రెడ్డి లు సంయుక్తంగా పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా అటవీశాఖ అధికారి కార్యాలయం ఆవరణలో జాతీయ అటవీ శాఖ అమరవీరుల సంస్కరణ దినోత్సవంను జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ వృత్తి ధర్మాన్ని బాధ్యతాయుతంగా నిర్వర్తించడంతోపాటు మన, మన కుటుంబ సభ్యుల గురించి ఆలోచించి మన ప్రాణాలకు ఎలాంటి ముప్పు కలగకుండా విధి నిర్వహణ చేయాలని అన్నారు.

వందేమాతరం గేయంలో సుజాలాం, సుఫలం, మలయజశీతలం, సస్యశ్యామలం అంటే మంచి నీరు ఉండాలని, మంచి ఫలాలుండాలని, మంచి వ్యవసాయం పండాలని, మంచి గాలులు, ప్రకృతి అన్నది చక్కగా ఉండాలని పర్యావరణం సమతుల్యత అన్నది సరిగ్గా ఉండాలన్నారు. కడప జిల్లాలో అత్యధికంగా అటవీ ప్రాంతం ఉన్నదని, జిల్లాకు ఎంతో గర్వకారణం అన్నారు. ఇంతగా అటవీ ప్రాంతం ఉందంటే అది అంతా అటవీ శాఖ అధికారులు, సిబ్బంది కృషి అన్నారు. మన అటవీ సంపదను కాపాడుకోవాలని భవిష్యత్ తరాల వారికే కాకుండా ప్రస్తుతం ఉన్న వారి అవసరాలను తీర్చుకొనడమే సుస్థిర అభివృద్ధి అన్నారు. అటవీ వనరుల సంరక్షణ వృత్తి బాధ్యతను చక్కగా నిర్వర్తించడంతోపాటు తమ కుటుంబ సభ్యుల కొరకు ప్రాణం మీదికి తెచ్చుకో రాదని అన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో అటవీ ప్రాంతాన్ని బాధ్యతాయుతంగా, సమర్ధవంతంగా, అందరినీ కలుపుకుంటూ, సమన్వయం చేసుకుంటూ చక్కగా విధి నిర్వహణలో నిర్వర్తించడం జరుగుతోందని అన్నారు. తప్పు చేసే వారి కంటే బాగా ఆలోచించి తమ విధి నిర్వహణలో ఆలోచన ధోరణిని తేజస్సుగా మార్చుకొని విధి నిర్వహణను నిర్వర్తించాలని అన్నారు. సినిమాల్లో తప్పు చేసే వారిని కథానాయకుడిగా చూపించడం జరుగుతోందని అది సరికాదని సమాజానికి మంచి సందేశాన్ని ఇచ్చే విధంగా ఉండాలన్నారు. మంచి చెడులు మన పక్కనే ఉంటాయని మనం మంచి వైపే ఉండాలని ఉంటామని అన్నారు. అటవీ ప్రాంత సంరక్షణలో మన ప్రాణ నష్టం కలుగకుండా వృత్తి ధర్మాన్ని నిర్వర్తించాలన్నారు. అవతల వారి ప్రవర్తనను బట్టి మన ప్రవర్తనను కూడా తెలివిగా మార్చుకొని నడవాలన్నారు. అటవీ శాఖలో అధునాతన వస్తు సామాగ్రి, సదుపాయాలను కల్పించడం జరుగుతుందని, మనం ఇంకా తెలివిగా ఉండి ఆధునికతను నేర్చుకొని విధి నిర్వహణను నిర్వర్తించాలన్నారు. అటవీశాఖ లో ఇంటెలిజెన్స్, కమాండ్ కంట్రోల్ ను ఏర్పాటు చేసుకోవాలని అందుకు సహాయ సహకారాలు తమ నుండి ఎస్పీ నుండి అందిస్తామన్నారు. మనం చాకచక్యంగా ఉండి అవతలి వారి ఎత్తులను ఓడించాలని అన్నారు. అనాలోచితంగా కాకుండా ఆలోచించి నిర్ణయం తీసుకొని ముందుకెళ్లాలన్నారు. వృత్తి ధర్మాన్ని జవాబుతనంగా నిర్వర్తించడంతోపాటు మన జీవితాలను కూడా కాపాడుకోవాలని అన్నారు. అటవీ శాఖలో వృత్తి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అశోక్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నామన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఇంకా సహాయం చేస్తామని అన్నారు.





జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ అటవీ ప్రాంత సంరక్షణ ఎంతో బాధ్యతాయుతమైన వృత్తి అని కష్టంతోపాటు తెలివిగా విధి నిర్వహణను నిర్వర్తించుకోవాలని అన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి సందీప్ రెడ్డి మాట్లాడుతూ అటవీ ప్రాంత సంరక్షణ మన అందరి బాధ్యత అని విధి నిర్వహణను సమర్ధవంతంగా నిర్వర్తించుకోవడం తోపాటు మనల్ను మనము కాపాడుకోవాలని అన్నారు. విధి నిర్వహణలో అప్రపత్తంగా ఉండాలని ముందస్తు ఆలోచనతో ఉండాలన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జిల్లా అటవీ శాఖ అధికారి సందీప్ రెడ్డి లు అటవీ శాఖ అమరవీరుల స్తూపం వద్ద పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చివరిగా అటవీ శాఖ విధి నిర్వహణలో అసువులు బాసిన అశోక్ వారి తల్లికి జాతీయ అటవీ శాఖ అమరవీరుల దినోత్సవం సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, జిల్లా అటవీ శాఖ అధికారి సందీప్ రెడ్డిలతోపాటు డివిజనల్ అటవీ అధికారులు గురు ప్రభాకర్, నాగార్జున రెడ్డి, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, అటవీ శాఖ అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# మెడికల్ సూపరింటెండెంట్ ఒంటెద్దు పోకడ వల్లే కార్మికులు పస్తులు

**మదనపల్లె క్రైమ్ -సూర్య వాస్తవం :** మెడికల్ సూపరింటెండెంట్ ఒంటెద్దు పోకడలవల్లే కార్మికులు పస్తులుండాల్సిన పరిస్థితి దాపురించిందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు తోపు కృష్ణప్ప ఘాటు విమర్శ చేశారు. మదనపల్లె ప్రభుత్వ సర్వజన బోధన ఆసుపత్రి నందు గత 18 ఏళ్లుగా పని చేస్తున్న ఎఫ్ఎంఓ, ఎంఎంఓ, ఓటి అసిస్టెంట్స్, ఔట్సోర్సింగ్ కార్మికులకు 13 నెలలుగా జీతాలు అందకపోవడం తో నిరసన, ధర్నా కార్యక్రమాలు చేపడుతున్నారు. బుధవారం వీరికి సిపిఐ మద్దతు తెలుపుతూ ధర్నా కార్యక్రమం లో పాల్గొనింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు కృష్ణప్ప మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ప్రభుత్వ సర్వజన బోధన ఆసుపత్రిగా అప్డేట్ అయిన తర్వాత కార్మికుల వివరాలు సకాలంలో అప్కాస్ కు పంపించకపోవడం ఈ పరిస్థితి తెలెత్తుతోందన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న సూపరింటెండెంట్ ను వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు కనీస స్పందన లేకపోవడం దురదృష్టకరమన్నారు. పొట్ట చేత పట్టుకొని విధులు నిర్వహిస్తూ ఇంటి నుండి పస్తులు వచ్చి పిల్లల ఫీజులు కట్టలేక ఇంటి హద్దులు చెల్లించలేక అనేక సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. కార్మికులు జీతాల ఫైల్ సకాలంలో పంపించడంలో సూపరింటెండెంట్ సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వల్ల అన్యాయం జరుగుతున్న వాటిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. సూపరింటెండెంట్ కార్యాలయంలో మామూళ్లకు అలవాటు పడ్డారని, మామూలు ఇచ్చే వాళ్లకు మాత్రం వేతనాలు సకాలంలో ఇస్తున్నారని ఆరోపించారు. నెలకు రూ.13 వేలు వేతనం తీసుకునే ఔట్సోర్సింగ్ కార్మికులు ఏమి ఇచ్చుకోగలరని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న కార్మికుల జీతాలు వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో రిలే నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు తిరుమల, షేక్ ముబారక్, అమరావతి, చంద్రశేఖర్, పెద్దన్న, సుబ్రహ్మణ్యం, రాణి, గంగాదేవి, రేవతి, భారతి, గాయత్రి, మృదుల, రాజశేఖర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా పోటీలకు వైఎస్ఆర్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ బాల బాలికల జట్లు



**దువ్వూరు-సూర్య వాస్తవం :** వైఎస్ఆర్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్స్ బాల బాలికల కోచింగ్ క్యాంపు ను దువ్వూరు మండలం లోని చల్లబసాయపల్లె గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 7 వతేది నుంచి 11వతేదివరకు నిర్వహించారు.క్యాంపు అనంతరం అన్నవరం లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి కడప జిల్లా బాల బాలికల జట్లను ఎంపిక చేయడం జరిగింది అని పిడి సుధాకర్ రెడ్డి తెలిపారు.ఈ కోచింగ్ క్యాంపు నిర్వహణ దువ్వూరు మండలము బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ వారిచే చల్లబసాయిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పీడీ సుధాకర్ రెడ్డి సహకారం తో 5 రోజుల పాటు 30 మందికి భోజనం, వసతి ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహించ ̆డంజరిగింది. ఇక్కడ కోచింగ్ క్యాంపు లో ప్రతిభ కల్గిన బాలుర విభాగం నుంచి 10 మందిని ,బాలికల విభాగం నుంచి 10 మంది ఎంపిక చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ సంఘన లక్ష్మినారాయణ రెడ్డి ,హెడ్ మాస్టర్,జయరాం రెడ్డి ,జిల్లా అసోసియేషన్ సెక్రటరీ వెంకట రమణ,జాయింట్ సెక్రటరీ ఓబయ్య, దువ్వూరు మండల బాల్ బ్యాడ్మింటన్ సెక్రెటరీ సురేంద్ర, సీనియర్ క్రీడాకారులు,ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.సబ్ **జూనియర్ బాలుర జట్టు:**
డి.షద్రక్ (చిన్న సింగన పల్లె),జి. వెంకట నాగ చరణ్(గొరిగనూరు),ఎస్. షాజిబ్ (రాజంపేట),డి. రఫెల్ (చిన్న సింగన పల్లె),కె. కౌశిక్ (రాజంపేట),ఎఫ్. మహమ్మద్ బాబా(జాని బాషాపురం),డి. అఖిల్ (చిన్న సింగన పల్లె),ఎస్. సూచీంద్ర (జమ్మలమడుగు),ఎస్. వెంకటయ్య (దువ్వూరు),కె. జోయల్ (జమ్మలమడుగు)

**సబ్ జూనియర్ బాలికల జట్టు:**
కె. సలోమి, డి. నయొమి,డి. కీర్తి (చల్లబసాయపల్లె), ఈ.సౌమ్య,ఏ. భావన (ప్రొద్దుటూరు), యం.షాలిని ప్రియ(రాజంపేట), యం.స్వీటీ(జమ్మలమడుగు), స్టవైష్ణవి, చెన్నమ్మ, తనుశ్రీలు ఎంపిక అయ్యారు.



## దొంగతనానికి పాల్పడిన ముద్దాయిని 24 గంటల్లో అరెస్టు చేసిన బంగారుపాళ్యం పోలీసులు

**బంగారుపాళ్యం -సూర్య వాస్తవం :** చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం గడ్డం వారి పల్లికి చెందిన జె.కృష్ణమూర్తి వారి కుటుంబ సభ్యులు 9వ తేదీ ఉదయం 10 గంటలకు పొలం వద్దకు వెళ్లగా, అదే గ్రామానికి చెందిన జే. సురేష్ వయసు 32 సంవత్సరాలు గల వ్యక్తి, కృష్ణమూర్తి వారి ఇంటి లోపల బీరువానందు ఉంచిన ఎనిమిది సవర్ల బంగారు నగలు సుమారు రెండు లక్షల 50 వేల రూపాయల విలువగల బంగారు నగల్ని దొంగలించాడు. బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్లో కృష్ణమూర్తి కుటుంబీకులు పోలీస్ కంప్లైంట్ ఇవ్వగా, 24 గంటల్లో తుంబకుప్పం క్రాస్ వద్ద చాకచక్యంగా సురేష్ ను పట్టుకుని అరెస్ట్ చేయడం జరిగిందని బంగారుపాళ్యం పోలీసులు తెలిపారు. చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, పలమనేరు డి.ఎస్.పి ప్రభాకర్ ఆధ్వర్యంలో బంగారుపాళ్యం అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సిఐ శ్రీనివాసులు సురేష్ ను బుధవారం సాయంత్రం నాలుగు గంటలకి చిత్తూరు కు రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రామచంద్రారెడ్డి, హెడ్ కానిస్టేబుల్స్ కిరణ్ కుమార్,రామారావు, కానిస్టేబు ల్స్ మోహన్ నాయుడు, సురేష్, ముబారక్, సుధా, కిరణ్, హెూంగార్డు నటరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## వేలంలో లడ్డూను దక్కించుకున్న చిత్తూరు ఎమ్మెల్యే



**చిత్తూరు- సూర్య వాస్తవం :** చిత్తూరు నగరంలోని స్థానిక బజారు వీధి నందు బంగారు వ్యాపారస్తులు ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జనం సందర్భంగా స్వామి వారికి ప్రసాదంగా సమర్పించిన భారీ లడ్డును వేలం పాట పాడారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ నాయుడు 2 లక్షలకు వేలం పాటలో లడ్డూను దక్కించుకుని ఎమ్మెల్యే అక్కడే భక్తులకు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చెరుకూరి వసంత్ కుమార్ , తదితరులు.

## 6 వ తేదీన మండల మహాసభ

**పామిడి -సూర్య వాస్తవం:**మండలంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో గజనాంపల్లి శాఖ ఆధ్వర్యంలో గ్రామ రెండవ మహాసభ జరిగింది.ముత్యాలు జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు అనిమిరెడ్డి పలు సమస్యల పట్ల సుదీర్ఘంగా చర్చించారు. గజరాం పల్లి శాఖ కార్యదర్శిగా బి.మాబు ను నియమించారు. అక్టోబర్ 6 వ తేదీన మండల మహాసభ నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గజరాం పల్లి గ్రామ శాఖ సభ్యులు మరియు సిపిఎం మండల కార్యదర్శి మల్లేష్, బాబా ఫక్రుద్దీన్, వెంకటేష్, జయరామ్,తదితరులు హాజరయ్యారు.



## వినాయక శోభా యాత్రను ప్రారంభించిన జిల్లా ఎస్పీ ...



**అనంతపురం క్రైం -సూర్య వాస్తవం:**
అనంతపురం నగరంలోని స్థానిక సప్తగిరి సర్కిల్ సమీపంలో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బుధవారం నాడు నిర్వహించిన వినాయక శోభా యాత్రను ప్రారంభించారు జిల్లా ఎస్పీ పి.జగదీష్. ఓంకారం పతాకాన్ని ఆవిష్కరించి ఎలాంటి ఘటనలకు తావు లేకుండా శోభాయాత్రను ముగించాలని పిలుపునిచ్చారు.వినాయక ఊరేగింపు కొనసాగే రహదారులు, కూడళ్లలో పర్యటించి బందోబస్తును పర్యవేక్షించారు.అనంతరం... రాచానపల్లి వంక వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జనం ప్రాంతాన్ని సందర్శించారు. వినాయక ప్రతిమలకు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనాన్ని ప్రారంభించారు.

### నకిలీ కంపెనీల పేరుతో

## మోసపోతున్న యువతీ యువకులు

### - మోసపోయిన డ్రీమ్ మేకర్స్ కన్సల్టెన్సీ

**బంగారుపాళ్యం- సూర్య వాస్తవం :**
చిత్తూరు జిల్లా,బంగారుపాళ్యం మండలం నల్లం గాడు గ్రామపంచాయతీ కోటూరు గ్రామానికి చెందిన పావని,తన భర్త నంత కుమార్ డ్రీమ్ మేకర్స్ అనే కన్సల్టెన్సీ ని నడుపుతున్నామని తెలిపారు. వారు రికాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కి 124 మంది ఉద్యోగులను ఉద్యోగ నిమిత్తం తమ కన్సల్టెన్సీ ద్వారా పంపడం జరిగిందని తెలిపారు.రీకన్స్ కంపెనీవారికి సెక్యూర్ డిపాజిట్ కింద ఒక కోటి 25 లక్షల రూపాయలను డిపాజిట్ చేసినట్లు తెలిపారు. నిరుద్యోగులను ఉద్యోగంలో చేర్చుకున్న సదరు కంపెనీ వారు రెండునెలలు మాత్రం జీతాలను చెల్లించి ప్రస్తుతం నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో సదరు ఉద్యోగులు మోసపోయామని తెలుసుకొని కన్సల్టెన్సీ



నడుపుతున్న తనను తన భర్త నంతకుమార్ లను ఇబ్బంది పెడుతున్నారని, రోడ్డుకు ఈడుస్తున్నారని తెలిపారు.విషయం తెలుసుకుని సదరు కంపెనీ గురించి ఆరాతీయగా చిత్తూరుకు చెందిన సూర్య కుమార్ గతంలో కూడా బెంగళూరులో కొడుకు అనే కంపెనీని పెట్టి కోట్ల రూపాయలకు ఐపి పెట్టినట్లు తెలిసింది.కానీ స్వరూప్ అనే వ్యక్తి మాదగ్గర డబ్బులు తీసుకున్నప్పుడు తన పేరు లక్ష్మీనారాయణ చెప్పి డబ్బులు తీసుకున్నాడని తెలిపారు.సూర్య కుమార్ కు సాయిచందన వినోద్ లు జత కలిసి మమ్ములను మోసగించినట్లు తెలుసుకున్నాము.ప్రస్తుతం గట్టిగా అడగగా ఉద్యోగులను విధులనుండి తొలగించి,తాను కట్టిన డబ్బులను మూడు నెలల్లో ఇస్తామని చెప్పి జీతాలు ఇవ్వనని బెదిరిస్తున్నారని తెలిపారు. దీనివలన నా కంపెనీకి నాకు చెడ్డ పేరు రావడం నన్ను పలువురు నిరుద్యోగులు అవమానించడం చేస్తున్నారు. కావున తమకు న్యాయం జరగాలని ఉద్దేశంతో పత్రిక ముఖంగా తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు పావని నంత కుమార్ తెలిపారు.

### దాడిలో గాయపడ్డ బాధితులను

## పరామర్శించిన జిల్లా వైసీపీ అధ్యక్షురాలు దీపిక

**హిందూపురం టౌన్- సూర్య వాస్తవం:**
హిందూపురం మున్సిపల్ పరిధిలోని కొల్లకుంట గ్రామంలో వైసిపి కుటుంబ సభ్యులపై టిడిపి నాయకులు మూకుమ్మడి దాడి ఘటనలో గాయాలకు గురై హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను జిల్లా వైసీపీ అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, స్థానిక వైఎస్ఆర్సిపి సమన్వయకర్త దీపిక లు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని వారికి మనోధైర్యం ఇచ్చారు, ఇదేవిధంగా దాడిలో గాయపడ్డ బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు,అనంతరం వైసిపి నాయకులు కార్యకర్తలతో కలిసి ఉషశ్రీ చరణ్,దీపికలు స్థానిక ప్రభుత్వాసుపత్రి నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు టిడిపికి వ్యతిరేకంగా నిరసన ర్యాలీ చేశారు,వైసిపి నాయకులపై దాడి చేసిన టిడిపి నిందితులను కఠినంగా శిక్షించాలి,వైసిపి నాయకులకు రక్షణ కల్పించాలని నినాదాలు చేస్తూఅంబేద్కర్ సర్కిల్లో నిరసన వ్యక్తం చేశారు.

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తూ రాష్ట్రంలో రెడ్బుక్ రాజ్యాంగం అమలవుతుందని అంబేద్కర్ రాజ్యాంగం అమలయ్యే విధంగా టిడిపి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని విన్నవించారు, వైసిపి నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న సంఘటనను తెలుసుకున్న వన్ టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడు,రూరల్ సీఐ ఆంజనేయులు సంఘటన




స్థలానికి విచ్చేసి ఇరు వర్గాల వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ప్రజలకు అంతరాయం జరగకుండా నిరసనను విరమించాలని సూచించారు,టిడిపి నాయకులు వైసిపి నాయకులపై మూకుమ్మడి దాడి చేస్తే వైసిపి నాయకులపై కేసు ఎలా నమోదు చేస్తారని సిఐలతో ఉషశ్రీ చరణ్ వాదించారు,టిడిపి నాయకులపై కేసు నమోదు చేశామని చెప్పడంతో నిరసన కార్యక్రమం విరమించారు,ఈ సందర్భంగా వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతుందా లేక రెడ్ బుక్ రాజ్యాంగ అమలవుతుందా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, రాజకీయ కక్ష తో కొల్లకుంటలో వైసిపి నాయకుడు శివ శంకర్ రెడ్డి కుటుంబ సభ్యులపై టిడిపి పార్టీ వాళ్ళు దాడి చేయడం హేయమైన చర్య అని ఆరోపించారు, 3నెలలుగా ఎక్కడ చూసినా వైసిపి నాయకులపై దాడులు జరుగు తున్నాయని వీటిని ఎదుర్కోవడానికి వైసిపి కుటుంబ సభ్యులందరూ సిద్ధంగా ఉన్నారని ఆమె తెలిపారు జరగబోవు రోజుల్లో వైసిపి నాయకులకు అండ దండగా ఉంటూ వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లు బలరాం రెడ్డి జబిఉల్లా మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి లేపాక్షి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అంజనరెడ్డి కౌన్సిలర్లు, ఎంపీటీసీలు సర్పంచులు, వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,






## 21వ రోజు కొనసాగుతున్న కార్మికుల సమ్మె

**నార్పల -సూర్య వాస్తవం:**
మండల పరిధిలోని బి,పప్పురు శ్రీ సత్యసాయి నీటి సరఫరా పథకం కార్మికుల కు పెండింగ్ లో ఉన్న వేతనాలు మంజూరు చెయ్యాలని చేపట్టిన సమ్మె బుధవారం 21 వ రోజుకు చేరుకుంది. పంప్ హౌస్ వద్ద కార్మికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ గత 21 రోజులుగా సమ్మె చేస్తుంటే అధికారులు నిద్రావస్థలో ఉన్నారని మండిపడ్డారు. అరకొర వేతనంతో జీవించే కార్మికులకు ఆరు నెలలు ముగిసిన సకాలంలో ఇవ్వకుంటే ఎలా బతకాలని ఆవేదన వ్యక్తంచేశారు.

అధికారుల మొండి వైఖరితో ఇబ్బందులు పడుతున్నామని మండిపడ్డారు. అధికారులు వెంటనే కార్మిక సంఘాల తో చర్చలు జరిపి వేతనాలు అందించి సమ్మె విరమింప చెయ్యాలని డిమాండ్ చేశారు. అధికారులు కార్మికుల సమస్యలు పరిష్కారం చెయ్యకుండా మొండిగా వ్యవహరిస్తే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కార్మికులు శ్రీరాములు, చంద్రమోహన్, నరసింహులు, ధనుంజయ, ఈశ్వరయ్య, శివశంకర్, అంకన్న, శరత్ బాబు, నాగరాజు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఉమ నగర్ వినాయకుడి నిమజ్జనం

**అనంతపురం -సూర్య వాస్తవం:** అనంతపురం నగరంలోని ఉమ నగర్ యూత్ ఆధ్వర్యంలో కొలువు తిరిన వినాయకుడి నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. నగరవాసులు, పిల్లలు ఎంతో ఉత్సాహంతో కాలనీ వాసులు స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణి చేశారు.అనంతరం అంగరంగ వైభవం వినాయకుడిని నిమజ్జనం చేశారు .ఈ కార్యక్రమంలో నాని, లచ్చు, సాయి, హరీ, అవన్, చక్రి, మౌలి, రాజేష్ , హేమంత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## మత సామరస్యం వెల్లివిరియాలి

### - ప్రజా ప్రతినిధుల ఆకాంక్ష

**అనంతపురం (క్రైం -సూర్య వాస్తవం):**
అనంతపురం జిల్లాలో మత సామరస్యం వెల్లివిరియాలని పలువురు ప్రజా ప్రతినిధులు ఆకాంక్షించారు.వినాయక చవితి వేడుకలలో భాగంగా గణేశ ఉత్సవ సమితి వారి ఆధ్వర్యంలో అనంతపురం సప్తగిరి సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక చౌక్ లోని గణపతి నిమజ్జన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, మేయర్ వసీం, డిప్యుటీ మేయర్ వాసంతి సాహిత్య, మాజీ మేయర్ మదమంచి స్వరూప పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడారు. కుల, మతాలకు, అతీతంగా అందరు కలసి మెలసి పండుగలు చేసుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా వినాయక చవితి పర్వదిన్నాని జరుపుకోవడం, వివిధ ఆకృతుల్లో గణపతి ప్రతిమలు విశేష పూజలు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు.



# అయోమయంలో ఇద్దరు ఎమ్మెల్యేలు

## వీరిలో ఒకరు పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు, మరొకరు అరకు ఎమ్మెల్యే మత్స్యలింగం




**విశాఖపట్టణం-సూర్య వాస్తవం**

విశాఖ ఏజెన్సీలో వైసీపీ ఎమ్మెల్యేలుగా గెలిచిన ఇద్దరు దిక్కులేక బిక్కుబిక్కు మంటున్నారని ప్రచారం జరుగుతోంది. పార్టీ అధికారంలో లేకపోవడం, ఉమ్మడి జిల్లాలో సైతం సరైన మార్గనిర్దేశం చేసే లీడర్ కనిపించకపోవడంతో ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు విలవిలలాడుతున్నారు. ఎమ్మెల్యేలుగా గెలిచినా సరే ప్రజలకు ఏ పని చేయాలో, ఆ పనిని అధికారులతో చేయించుకోవడంపై అవగాహన లేక అయోమయంలో ఉన్నారు. వీరిలో ఒకరు పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు, మరొకరు అరకు ఎమ్మెల్యే మత్స్యలింగం. వీరిద్దరు ఎమ్మెల్యేలుగా తొలిసారి ఎన్నికయ్యారు. రాజకీయాల్లో చాలాకాలం నుంచి ఉన్నప్పటికీ, శాసన సభ్యులుగా పని చేసే అవకాశం రాలేదు. అయితే జిల్లా వ్యాప్తంగా వైసీపీ తుడిచిపెట్టుకుపోయినా, ఏజెన్సీలోని ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రం మంచి మెజార్టీతో గెలిచారు. ఐతే వైసీపీ ఘోరంగా ఓడిపోవడంతో ఈ ఇద్దరిని ప్రభుత్వంలో పట్టించుకున్న వారే లేకపోయారు. ఇక ప్రతిపక్షంగా పోరాడదామన్నా పరిమిత వనరులతో ముందుకు వెళ్లలేకపోతున్నారని చెబుతున్నారు. పాడేరు, అరకులో కూటమి అభ్యర్థులు ఓటమి పాలైనా నియోజకవర్గంలో పెత్తనం చలాయిస్తుండటంతో ఎమ్మెల్యేలుగా వారిని అడ్డుకోవడం సవాల్‌గా మారిందంటున్నారు పాడేరు ఎమ్మెల్యేగా విశ్వేశ్వర రాజుకు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నా, ఎమ్మెల్యేగా తొలిసారే ఎన్నికయ్యారు. ఫలితాలు వచ్చిన దాదాపు మూడు నెలలు అవుతున్నా ఈయన అసలు బయటకు రాలేకపోతున్నారు. ప్రస్తుతం ఏజెన్సీలో కురుస్తున్న వర్షాలతో బాధితుల సమస్యలు తెలుసుకునేందుకు చురుగ్గా తిరుగుతున్న విశ్వేశ్వర రాజుకు పార్టీ పరంగా ఎలాంటి అండదండలు ఉండటం లేదని అంటున్నారు. దీంతో ప్రజా సమస్యలపై పోరాడలేక చేతులెత్తేయాల్సిన పరిస్థితి వచ్చిందంటున్నారు. ఎమ్మెల్యేగా గెలిచినా పార్టీపరంగా విశ్వేశ్వరరాజుకు పెద్దగా సమాచారం ఇస్తున్నట్లు కనిపించడం లేదంటున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా కార్యకలాపాల్లో ఎమ్మెల్యేగా విశ్వేశ్వరరాజుకు పార్టీ నుంచి పిలుపు ఉండటం లేదని అంటున్నారు. దీంతో ఆయన కూడా ఉన్నామంటే ఉన్నానన్నట్లు తూతూ మంత్రంగా గడిపేస్తున్నారంటున్నారు. ఇక అరకు ఎమ్మెల్యే మత్స్యలింగందీ ఇదే విధమైన స్టోరీ.. ఈయనకు పార్టీ కార్యక్రమాలపై పెద్దగా సమాచారం ఇవ్వడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో కూటమి నేతల నుంచి ఎమ్మెల్యే గట్టి సవాల్ ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రొటోకాల్ పరంగా ఎమ్మెల్యేకు పెద్దపీట వేయాల్సివున్నా, కూటమి నేతల డామినేషన్‌తో మత్స్యలింగంను ఏ కార్యక్రమానికి పిలవడం లేదంటున్నారు. దీంతో ఎమ్మెల్యేలుగా తమ ఉనికి చాటుకోవడమే ఈ ఇద్దరికీ చాలెంజింగ్‌గా మారింది. మరోవైపు టీడీపీకి చెందిన గిడ్డి ఈశ్వరి పాడేరులోను? దున్నుదొర అరుకులోనూ దూసుకుపోతుండటం ఎమ్మెల్యేలను కలవరానికి గురిచేస్తోందంటున్నారు. ఎమ్మెల్యేగా గెలిచినా ఆ సంతోషం దక్కడం లేదని తమ అనుచరుల వద్ద వాపోతున్నారట ఇద్దరు గిరిజన ఎమ్మెల్యేలు.

# దేవినేని అవినాష్‌కు కలిసి రాని కాలం



**హైదరాబాద్-సూర్య వాస్తవం:** రాజకీయంగా టీడీపీలో ఓ వెలుగు వెలిగిన అవినాశ్? సొంత అవసరాల కోసం వైసీపీకి వెళ్లి.. అక్కడ దూకుడైన రాజకీయంతో టీడీపీకి టార్గెట్ అయ్యారంటున్నారు. ముఖ్యంగా టీడీపీ ప్రధాన కార్యాలయంపై దాడి కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న దేవినేని అవినాశ్ అరెస్టు ముప్పును ఎదుర్కొంటున్నారు. అవినాశ్‌ను ఎట్టిపరిస్థితుల్లో అరెస్టు చేయాలనే పట్టుదలతో ప్రభుత్వ పెద్దలు ఉండటంతో ఆయన కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. అణువణువూ వెతుకుతున్నారు. ఈ కేసులో ఎందరో నిందితులు ఉన్నా? పోలీసులు ప్రధానంగా దేవినేని అవినాశ్ నే టార్గెట్ చేసుకుని వేట కొనసాగించడం వెనుక చాలా పెద్ద కథే ఉందంటున్నారు. హైకోర్టు బెయిల్ నిరాకరించడంతో సుప్రీం తలుపు తట్టిన అవినాశ్ ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్నారు. వైసీపీ అధికారంలో ఉండగా టీడీపీపైన, అధినేత చంద్రబాబు, యువనేత లోకేశ్‌పైన తీవ్ర విమర్శలకు దిగిన ఎందరో నేతలు ఉండగా, అందరికన్నా అవినాశ్ టార్గెట్ కావడానికి ప్రధాన కారణం టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడిలో ఆయన అనుచరులు ఉండటమే.. వాస్తవానికి అవినాశ్ కుటుంబానికి టీడీపీకి ఎంతో బంధం ఉంది. అవినాశ్ తండ్రి దేవినేని నెహ్రూ టీడీపీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరు.

ఇక అవినాశ్ కు సమీప బంధువైన దేవినేని ఉమా టీడీపీలో కీలక నేత. టీడీపీలో దేవినేని నెహ్రూతోపాటు దేవినేని ఉమ, ఈయన సోదరుడు దేవినేని వెంకటరమణ మంత్రులుగా పనిచేశారు. విజయవాడలో టీడీపీ అంటే దేవినేని.. దేవినేని అంటే టీడీపీగా ఉండేది ఒకప్పుడు. ఐతే ముఖ్యమంత్రి చంద్రబాబుతో విభేదించి దేవినేని నెహ్రూ కొన్నాళ్లు కాంగ్రెస్ లో పనిచేసినా.. ఆయన మరణించే ముందు మళ్లీ టీడీపీలోకి తిరిగొచ్చారు. తనతోపాటు కుమారుడు అవినాశ్‌ను టీడీపీలోకి తీసుకువచ్చారు. తండ్రితో కలిసి 2016లో టీడీపీలోకి వచ్చిన దేవినేని అవినాశ్? రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడిగా కీలక బాధ్యతలు తీసుకున్నారు. 2019లో మాజీ మంత్రి కొడాలి నానిపై టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి పాపులర్ అయ్యారు. ఇలా టీడీపీలో మంచి క్రేజ్ తెచ్చుకున్న దేవినేని అవినాశ్..

ఆ తర్వాత వైసీపీలో చేరి టీడీపీపై ఎవరూ చేయని విమర్శలు చేసేవారు. ఇక ఒకానొక సమయంలో ప్రత్యక్ష దాడులను ప్రోత్సహించే వారని విమర్శలు ఎదుర్కొన్నారు. దీంతో ఏ పార్టీ అయితే ప్రోత్సహించి.. రాజకీయంగా గుర్తింపు ఇచ్చిందో అదే పార్టీకి టార్గెట్ అయ్యారు అవినాశ్.టీడీపీలో చేరకముందు యూత్ కాంగ్రెస్ లో పనిచేసిన దేవినేని అవినాశ్? 2014 ఎన్నికల్లో విజయవాడ ఎంపీగా కాంగ్రెస్ తరఫున పోటీ చేశారు. ఐతే ఆ ఎన్నికల్లో బొటాబొటీ ఓట్లు తెచ్చుకున్న అవినాశ్? 2019లో గుడివాడ నుంచి, 2024లో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమే అయినప్పటికీ? అవినాశ్ మాత్రం వరుస ఓటములతో రాజకీయంగా తీవ్రంగా నష్టపోయారు. ఇదే సమయంలో వరుస వివాదాలకు కేంద్ర బిందువుగా మారారు.కాంగ్రెస్, టీడీపీలో ఉండగా పెద్దగా వివాదాలు లేని అవినాశ్ వైసీపీలోకి వెళ్లిన తర్వాత దూకుడు చూపించారు. దీంతో పలు వివాదాల్లో చిక్కుకున్నారని అంటున్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వ పెద్దల ప్రోద్బలంతో టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి చేయించారని ఆయనపై అభియోగాలు ఉన్నాయి. ఇవే అవినాశ్ కష్టాలకు కారణమయ్యాయంటున్నారు. రాజకీయంగా ఎలాంటి పదవి చేపట్టకపోయినా, కేసుల్లో ఇరుక్కుని అరెస్టు ముప్పు ఎదుర్కొంటున్న అవినాశ్ సొంత పనులపై విదేశాలకు వెళ్లలేని పరిస్థితిని తెచ్చుకున్నారు. హైకోర్టులో కేసు విచారణ దశలో ఉండగా, దుబాయ్ వెళ్లాలనుకున్న అవినాశ్‌ను హైదరాబాద్ విమానాశ్రయంలో అడ్డుకోవడం రాజకీయంగా అవమానకరమే అంటున్నారు. ఏ పార్టీ అయితే తన కుటుంబం రాజకీయానికి పునాది వేసిందో అదే పార్టీకి టార్గెట్ గా మారడం ఒక్క దేవినేని అవినాశ్ విషయంలోనే చూస్తున్నామం టున్నారు పరిశీలకులు. అదే విధంగా టీం లోకేశ్ కోసం అవినాశ్‌ను ఎంతో ప్రోత్సహించింది టీడీపీ? కానీ, వైసీపీలోకి వెళ్లి లోకేశ్ రెడ్‌బుక్‌లో చేరాడు అవినాశ్.. ఇక రాజకీయాల్లో శాశ్వత శత్రువులు.. శాశ్వత మిత్రులు ఉండరంటారు. అయితే అవినాశ్ మాత్రం టీడీపీకి శాశ్వత శత్రువుగా ముద్రపడ్డారని చెబుతున్నారు. దీంతో అవినాశ్ రాజకీయ జీవితం వన్ వే ట్రాఫిక్‌లా మారిందంటున్నారు. టీడీపీ వేట నుంచి తప్పించుకోడానికి ఆయన ఏం చేయనున్నారు.. ఈ వివాదం నుంచి బయటపడి రాజకీయంగా ఎలా బలపడతారనేది ఆసక్తి రేపుతోంది.

# సర్పంచ్ ఏకగ్రీవం..!



**వరంగల్-సూర్య వాస్తవం**

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్ కూయకముందే ఆ గ్రామంలో సర్పంచ్ ఎన్నిక పూర్తయ్యింది. గ్రామస్తులంతా ఏకమై సర్పంచ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామానికి సంబంధించిన అవసరాలు తీర్చడంతో పాటు గ్రామంలో మూడు గుళ్లు కట్టించి, ఆ గుడిలో నిర్వహించే పండుగనాడు ప్రతి ఇంటికి ఖర్చుల నిమిత్తం వెయ్యి చొప్పున ఇవ్వాలని తీర్మానం చేసుకున్ని సర్పంచ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో సర్పంచ్ గా ఎన్నికైన వ్యక్తి గ్రామంలో ఏకంగా విజయోత్సవ సంబరాలు కూడా నిర్వహించారు. ఈ ఘటన వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చెరువుకొమ్ము తండాలో చోటు చేసుకుంది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా చెరువుకొమ్ము తండా చర్చనీయాంశంగా మారింది. వరంగల్ జిల్లా చెరువుకొమ్ము తండాలో సుమారు 883 మంది వరకు జనాభా ఉండగా.. 700 మంది వరకు ఓటర్లు ఉన్నారు. కాగా గత పాలకవర్గం హయాంలో నిధుల లేమీ కారణంగా గ్రామంలో పెద్దగా అభివృద్ధి పనులు చేపట్టలేదు. దీంతో గ్రామంలో చాలావరకు సమస్యలు పేరుకుపోగా.. జనాలు ఇబ్బందులు పడాల్సి వచ్చేది. అంతేగాకుండా గ్రామ దేవతలైన బొడ్రాయి, కనకదుర్గమ్మ గుడి పండుగలు చేయకపోవడం, ఊరిలో హనుమంతుడి విగ్రహం లేకపోవడం వల్ల గ్రామంలో అరిష్టాలు జరుగుతున్నాయని అక్కడి ప్రజల్లో బలంగా పాతుకుపోయింది. దీంతో ఇటీవల గ్రామస్థులంతా సమావేశమయ్యారు. సమస్యలన్నింటిపై చర్చించారు.ఈ క్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గా పని చేసిన ధరావత్ బాలాజీ అనే వ్యక్తి గ్రామస్థులంతా ఒప్పుకుంటే తానే సర్పంచ్ గా నిలబడతానని అక్కడి ప్రజలకు చెప్పాడు. తనను ఏకగ్రీవంగా సర్పంచ్ చేస్తే గ్రామ సమస్యలు పరిష్కరించడంతో పాటు సొంత పైసలతో ఊరిలో బొడ్రాయి, పోచమ్మ తల్లి, ఆంజనేయుడికి గుళ్లు కట్టిస్తానని, విగ్రహాలు పెట్టిస్తానని మాటిచ్చాడు. బొడ్రాయి పండుగ ఖర్చు కోసం గడప గడపకు రూ.1000 చొప్పున పంచుతానని హామీ ఇచ్చాడు. తనను ఏకగ్రీవం చేస్తే తాను ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేరుస్తానని చెప్పాడు.వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో ఎవరూ పోటీ చేయకుండా, తనను ఏకగ్రీవం చేయాలని ధరావత్ బాలాజీ కండీషన్ పెట్టగా.. అందుకు గ్రామస్థులంతా ఒప్పుకున్నారు. ఇదిలాఉంటే సర్పంచ్ గా ఏకగ్రీవం చేశాక మాట తప్పితే ఎలా అని కొందరు గ్రామస్థులు బాలాజీని ప్రశ్నించారు. దీంతో ఎన్నికలు రాకముందే తాను చెప్పిన పనులన్నీ ప్రారంభించి, పూర్తి చేస్తానని ధరావత్ బాలాజీ హామీ ఇచ్చారు.ఈ మేరకు ఊళ్లో వాళ్లంతా గ్రామంలో మీటింగ్ పెట్టుకుని అగ్రిమెంట్ పేపర్ రాసుకున్నారు. సర్పంచ్ అభ్యర్థి ధరావత్ బాలాజీతో పాటు గ్రామస్తులు అగ్రిమెంట్ పేపర్ లో సంతకాలు చేశారు.గ్రామస్థులు కోరిన మేరకు మూడు గుళ్లు, పండుగల నాడు ఇంటికి రూ.వెయ్యి చొప్పున ఇచ్చేందుకు ఒప్పందం చేసుకున్న ధరావత్ బాలాజీ గ్రామస్థులకు ఒక షరతు పెట్టాడు. పంచాయతీ ఎలక్షన్స్ సమయంలో కేవలం బాలాజీ ఇంటి నుంచి మాత్రమే నామినేషన్ వేయాలని, దీనిని అతిక్రమించి ఎవరైనా నామినేషన్ వేస్తే వారికి రూ.50 లక్షల వరకు జరిమానా విధించేలా అగ్రిమెంట్లో రాయించాడు. ఒప్పంద పత్రంపై ఇరుపక్షాలవారు సంతకాలు చేయగానే సర్పంచ్ అభ్యర్థితో పాటు గ్రామస్తులంతా రంగులు చల్లుకుని సంబరాలు జరుపుకున్నారు. దీంతో ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశం కాగా.. మంగళవారం ఉదయం స్థానిక రెవెన్యూ అధికారులు గ్రామంలో వివరాలు సేకరించారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తమని స్పష్టం చేశారు.

# డీసీఎం బోల్తా..
# ఏడుగురు మృతి

**కాకినాడ-సూర్య వాస్తవం**

దేవరపల్లి మండలం చిన్నాయిగూడెం శివారు చిలకా వారి పాకల వద్ద దారుణం జరిగింది. జీడిగింజలు లోడుతో వెళ్తున్న డిసిమ్ లారీ బోల్తా పడడంతో ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. టీ నరసాపురం మండలం బొర్రంపాలెం నుండి జీడిగింజల లోడుతో నిడదవోలు మండలం తాడిమల్ల వెళుతూ వుండగా చిన్నయగూడెం శివారు వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. వ్యాన్ లో పదకొండు మంది వుండగా జీడీ గింజల బస్తాల కింద చిక్కుకుని ఊపిరాడక ఏడుగురు మృతి చెందారు. .నలుగురు సురక్షితంగా బయటపడ్డారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికులు సహాయంతో బస్తాల కింద చిక్కుకున్న మృతదేహాలను వెలికి తీశారు. మృత దేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. ప్రమాద సమయంలో లారీలో పదకొండు మంది ప్రయాణిస్తున్నారు. వెనుక ఎనిమిది మంది క్యాబిన్లో ఐదుగురు వున్నారు.

## ప్రమాదంలో మృతి చెందిన జట్టు కార్మికులు మృతులు వీరే

సమిశ్రగూడెం మండలం తాడిమళ్లకు చెందిన దేవాబత్తుల బూరయ్య (40), తమ్మిరెడ్డి సత్యనారాయణ (45), పి.చినముసలయ్య (35), కత్తవ కృష్ణ (40), కత్తవ సత్తిపండు (40), తాడి కృష్ణ (45), నిడదవోలు మండలం కాటకోటేశ్వరానికి చెందిన బొక్కా ప్రసాద్ ఈ ఘటనలో మృతి చెందారు...

# రాష్ట్రానికి అపార నష్టం

- 10.63 లక్షల మంది ప్రజలపై వరదలు, వర్షాల ప్రభావం
- కేంద్ర బృందానికి పవర్ పాయింట్ ద్వారా వివరించిన సిసోడియా



**అమరావతి -సూర్య వాస్తవం:** ప్రాథమిక అంచనాల ప్రకారం భారీ వర్షాలు, వరదల వల్ల రూ.6,880 కోట్లు నష్టం వాటిల్లిందని, 10.63 లక్షల మంది ప్రజలు ప్రభావితమయ్యారని రాష్ట్రంలో పర్యటిస్తును కేంద్ర బృందానికి ఉన్నతాధికారులు వివరించారు. నష్టం అంచనా వేసేందుకు ఆరుగురు సభ్యులతో కూడిన కేంద్ర బృందం రాష్ట్రంలో పర్యటిస్తోంది. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రధాన కార్యాలయంలో కేంద్ర హోం శాఖ సంయుక్త కార్యదర్శి అనిల్ సుబ్రహ్మణ్యం నేతృత్వంలోని బృందం సభ్యులతో రాష్ట్ర ఉనుతాధికారులు బుధవారం సమావేశమయ్యారు.రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా, జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు నివేదిక రూపేణా కేంద్ర బృందానికి వివరించారు. అనంతరం ఏపి ఎస్‌డిఎంఎ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర బృందం పరిశీలించింది. వరద పరిస్థితి, నష్టం అంచనా, ప్రధానంగా వ్యవసాయం, హార్టికల్చర్, పశు సంవర్ధకశాఖ, మత్స్య, పంచాయతీరాజ్‌శాఖ,ఆర్‌అండ్‌బి రోడ్లు, నీటి వనరులు, గ్రామీణ తాగునీటి సరఫరా, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల్లో సంభవించిన నష్టాలపై కేంద్ర బృందానికి రాష్ట్ర ఉన్నతాధికారులు సుదీర్ఘంగా వివరించారు. వరదల వల్ల రాష్ట్రానికి అపార నష్టం వచ్చిందని, నగరంలో వర్షాల దాటికి 32 వార్డులు, 2 గ్రామాలు, 161 సచివాలయాల పరిధిలో సుమారు 10.63లక్షల మంది ప్రజలు ప్రభావితమయ్యారనితెలిపారు. రాష్ట్రంలో ఏలూరు, కృష్ణ, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాలు, 108 మండలాలు, 337 గ్రామాలు వరద ప్రభావానికి గురయ్యాయని వివరించారు. విజయవాడ బ్యారేజ్‌కు రికార్డు స్థాయిలో 11.43 లక్షల క్యూసెక్కులు వరద నీరు రావడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. రహదారులు, విద్యుత్, ఇరిగేషన్ వ్యవస్థలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. పది రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వరద సహాయక, పునరావాస చర్యలు, సిఎంతోపాటు మంత్రులు, అధికార యంత్రాంగం అహర్నిశలు పనిచేసిన విధానాన్ని కేంద్ర బృందానికి వివరించారు.

## వినాయక చవితి వేడుకల్లో నగర మేయర్ డాక్టర్ శిరీష



**తిరుపతి-సూర్య వాస్తవం:** వినాయక లడ్డు ను నాలుగు మాడ వీధిలో ఊరేగింపుగా తీసుకుని వెళ్లి వేలం వేసినా తిరుపతి 29వ డివిజన్ ఊటగుంట వినాయక ట్రస్ట్ పవర్ యూత్ తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని 29 వ డివిజన్ కార్పొరేటర్ ఆదిలక్ష్మి అధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఘనంగా జరిగిన వినాయక చవితి ఐదవ రోజు నిమజ్జన కార్యక్రమం. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష పాల్గొని వినాయక లడ్డును నాలుగు మాడవీధుల్లో ఊరేగింపుగా తీసుకువెళ్లి వినాయక స్వామి పూజలు నిర్వహించి అనంతరం లడ్డు వేలం వెయ్యడం జరిగింది. ఊట గుంట వినాయక ట్రస్ట్ పవర్ యూత్ వారు లడ్డు వేలం పాటలో దక్కించుకున్నారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఊటగుంట వాస్తవ్యులు ఘనంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించడం విశేషం అని తెలియజేశారు. 29 వ డివిజన్ కార్పొరేటర్ ఆదిలక్ష్మి వారి కుటుంబ సభ్యులు మేయర్ డాక్టర్ శిరీషను ఘనంగా ఆహ్వానించి, సన్మానించారు. అనంతరం గణపయ్యకు పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో నగర మేయర్ డాక్టర్ శిరీష తో పాటు కార్పొరేటర్లు కల్పన, శైలజ, రేవతిపాల్గొన్నారు.



# వరద నియంత్రణలో సర్కారు విఫలం

## గుంటూరు జైలులో మాజీ ఎంపీ నందిగం సురేష్‌కు జగన్ పరామర్శ



**గుంటూరు-సూర్య వాస్తవం:** రాష్ట్రంలో ఇటీవల సంభవించిన వరదల నియంత్రణలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరోపించారు. ఈ వైఫల్యాల నుంచి బయటపడేందుకు వైసిపి నేతలపై తప్పుడు కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. టిడిపి రాష్ట్ర కార్యాలయంపై దాడి కేసులో అరెస్టు అయిన మాజీ ఎంపి నందిగం సురేష్‌ను బుధవారం గుంటూరు జిల్లా జైలులో జగన్ ములాఖత్ అయ్యారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విజయవాడ, గుంటూరులో వరదల వల్ల 60 మంది మృతి చెందారని, ఇందుకు చంద్రబాబే కారణమని, ఆయనపై కేసు ఎందుకు పెట్టకూడదని ప్రశ్నించారు. వాతావరణశాఖ ముందుగానే హెచ్చరికలు చేసినా పట్టించుకోలేదని, తన ఇల్లు మునిగిన తరువాత చంద్రబాబుకు వరద గుర్తుకు వచ్చిందన్నారు. టిడిపి నేతల బోట్లు వచ్చి బ్యారేజీకి ఢకొ౦డితే వైసిపి నేతలంటూ తప్పుడు కేసులు పెడుతున్నారని అన్నారు. టిడిపి ఎన్‌ఆర్‌ఐ కమిటీ అధ్యక్షులు కోమటి జయరాం తమ్ముడు కోమటి రామ్మోహనరావు, టిడిపి నాయకుడు ఉషాద్రికి 2019కి ముందే బోట్లను ఉపయోగించుకునేందుకు అనుమతి ఇచ్చారన్నారు. టిడిపి కార్యాలయంపై మూడేళ్ల క్రితం దాడి ఘటనపై అప్పట్లోనే తమ ప్రభుత్వం దర్యాప్తు చేసి దోషులపై 41ఏ కింద నోటీసులు ఇచ్చి కేసు దర్యాప్తును ముగించిందన్నారు. తనను వ్యక్తిగతంగా అసభ్య పదాలతో దూషించిన టిడిపి నాయకుడు పట్టాభి వైఖరికి నిరసనగా తమ పార్టీ కార్యకర్తలు టిడిపి కార్యాలయం వద్ద ధర్నాకు వెళితే ఆ పార్టీ కార్యకర్తలు దాడి చేశారని, వారిపై తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారని విమర్శించారు.

## ఏలేరు వరద ఉద్ధృతిపై కలెక్టర్‌కు డిప్యూటీ సీఎం పవన్ ఫోన్



**అమరావతి-సూర్య వాస్తవం:** ఏలేరు వరద ఉద్ధృతిపై కాకినాడ కలెక్టర్, అధికారులతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. వరద పరిస్థితిపై ఫోనులో వివరాలు తెలుసుకున్నారు. కాకినాడ జిల్లా వ్యాప్తంగా 62 వేల ఎకరాల పంట నష్టం జరిగిందని అధికారులు తెలిపారు. గండ్లు పడి రోడ్లపై నీటి చేరికతో రాకపోకలకు అంతరాయం కలిగిందన్నారు. ఏలేరు వరద ఉద్ధృతి క్రమంగా తగ్గుముఖం పడుతోందని డిప్యూటీ సీఎంకు కలెక్టర్ వివరించారు. గండ్లు పడటం, రహదారులపైకి నీటి ప్రవాహం చేరటం వల్ల పిఠాపురం, పెద్దాపురం నియోజకవర్గాల్లో పిఠాపురం రాపర్తి, పెద్దాపురం గుడివాడ, సామర్లకోట పిఠాపురం మార్గాల్లో రాకపోకలు స్తంభించాయని వివరించారు. గొల్లప్రోలు దగ్గర జాతీయ రహదారిపై ప్రవాహం ఎక్కువగా ఉన్నందున వాహనాలను దారి మళ్లించినట్లు తెలిపారు. వరద పీడిత ప్రాంతాల్లో సహాయక చర్యలకు అవసరమైన పడవలు, సహాయక బృందాలు పూర్తి స్థాయిలో పని చేస్తున్నాయని తెలిపారు. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. వరద ప్రభావిత ప్రాంతాల్లో.. ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్‌తో పాటు ఆర్మీ బృందాల సేవలను కూడా వినియోగించుకొని ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు.. నివాస సముదాయాలను వరద చుట్టుముట్టిన చోట్ల అక్కడి ప్రజలకు తగిన ఆహారం, నీరు, పాలు అందించాలని ఆదేశించారు.. ఏలేరు వరదతో పంటలు కోల్పోయిన రైతులతో ఎప్పటికప్పుడు అధికార యంత్రాంగం మాట్లాడుతూ ధైర్యం చెప్పాలని సూచించారు.

## బ్యారేజ్ విధ్వంసానికి వైసీపీ నేతల కుట్ర



**అమరావతి-సూర్య వాస్తవం:** ప్రకాశం బ్యారేజ్ విధ్వంసానికి వైసిపి నేతలు కుట్ర చేశారని రవాణా శాఖా మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. ఒకవైపు వరదల్లో ప్రజలకోసం టిడిపి నేతలు పనిచేస్తుంటే మరోవైపు ఇసుక పడవలతో బ్యారేజ్‌ను కూల్చేసేందుకు వైసిపి నేతలు కుట్రచేశారని పేర్కొన్నారు. టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బ్యారేజ్ మూడు కౌంటర్ వెయిట్ల డ్యామేజ్‌కుప్రధాన కారణం వైసిపి నేతలే అని అన్నారు. నందిగం సురేష్‌ను వైసిపి అధినేత పరామర్శించడం సిగ్గుచేటని చెప్పారు. జగన్ అబద్దాలతోనే పుట్టి పెరుగుతున్నారని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గుంటూరు జైలు వద్ద జగన్ తీరు చూసి ప్రజలు 11 సీట్లు మాత్రం ఎందుకు ఇచ్చామని బాధపడే పరిస్థితి కనిపించిందని తెలిపారు.

ఇసుకను అక్రమంగా తరలించి కృష్ణానదిని కొల్లగొట్టిన బోట్లు వైసిపి వాళ్లవేనని, ఆ బోట్లతోనే ప్రకాశం బ్యారేజ్‌కు ఎసరు పెట్టాలని చూశారని టిడిపి ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, గల్లా మాధవి అన్నారు. టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వరదలపై జగన్ బురద రాజకీయం చేయటం సిగ్గుచేటనిమరో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ అన్నారు. వరద బాధితులను జగన్ మొక్కుబడిగా పరామర్శించారని, నందిగం సురేష్ వద్దకు వ్యక్తిగత ఎజెండాతో వెళ్లారని చెప్పారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )